TGTEL/26/A0320




# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

శనివారం జనవరి 24, 2026 | సంపుటి :01 | సంచిక :09 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# గుజరాత్ సీన్..

## కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

**చారిత్రక విజయం: ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం (101 సీట్లలో 50 సీట్లు) కేరళ రాజకీయాల్లో పెను మార్పుకు సంకేతమని మోదీ పేర్కొన్నారు.**

**గుజరాత్ నమూనా: 1987లో గుజరాత్‌లోని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విజయంతోనే అక్కడ బీజేపీ ప్రస్థానం మొదలైందని.. ఇప్పుడు కేరళలో కూడా అదే పునరావృతం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.**

**మూడో ప్రత్యామ్నాయం: ఇన్నాళ్లూ రాష్ట్రాన్ని పాలించిన ఎల్‌డీఎఫ్ , యూడీఎఫ్ కూటములు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని, ప్రజలకు ఇప్పుడు బీజేపీ రూపంలో బలమైన 'మూడో మార్గం' కనిపిస్తోందని అన్నారు.**



కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్‌లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లకి వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ.. వాటి అజెండా ఒక్కటే.

2లో

### తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్



2లో

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ..

## మేడారం జాతరకు నిధులు విడుదల

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ, గిరిజన మంత్రిత్వశాఖలు రూ. 3.70కోట్లు విడుదల చేశాయి. మేడారం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం గిరిజన సర్క్యూట్ పేరిట గతంలో రూ. 80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ. 140 కోట్లు ఖర్చు చేస్తోంది. అమ్మవార్లకు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.



### కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..



2లో

### సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం: మాజీ మంత్రి హరీశ్




2లో

# ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావు' లేరు: కేటీఆర్



**నేను తప్ప ఏ 'రావూ' లేరు: కేటీఆర్**
**అవన్నీ కాంగ్రెస్ కాలక్షేప కథచిత్రాలు: కేటీఆర్**
**సిట్ విచారణకు కేటీఆర్ హాజరు.. 'లీకుల'పై ఫైర్**
**అడ్డగోలు లీకులు.. వ్యక్తిత్వ హననం: కేటీఆర్**
**ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావట్లేదా?: సిట్‌ను నిలదీసిన కేటీఆర్**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాలక్షేప కథచిత్రాలు నడుపుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించాను. ఈ ప్రభుత్వం లీకు వీరుల ప్రభుత్వం. కేవలం లీకుల మీద నడిచే ప్రభుత్వం.

# బేర్ రిటర్న్స్

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..



2లో

**6 లక్షల కోట్లు ఆవిరి**

### స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్



విశాఖ: ప్రతిఒక్కరూ స్వయంకృషితో ఎదిగి అందరి మన్ననలు అందుకోవాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా కాపులుప్పాడలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు గీసిన అద్భుతమైన చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను శైలజా కిరణ్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తనను ఉద్దేశించి పాడిన పాటకు శైలజా కిరణ్ ఉద్వేగానికి లోనయ్యారు.

పేజి 2లో

# భారీ వర్షంలోనే..

## సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో పరేడ్ కోసం త్రివిధ దళాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహకాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉరుములతోకూడిన వర్షం కురుస్తున్నప్పటికీ సైన్యం మాత్రం కవాతును కొనసాగించింది. తడిసిన యూనిఫాం, బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేయడం గమనార్హం.

ఢిల్లీలో జనవరి 26న జరిగే పరేడ్ కోసం ఆయా విభాగాలు సన్నాహక ప్రదర్శన నిర్వహించాయి. ఈ క్రమంలో వర్షం కారణంగా ఆ మార్గం జారుడుగా మారినప్పటికీ.. సైనిక బృందాలు కవాతును ఫుల్ జోష్‌తో కొనసాగించాయి.



భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
శనివారం జనవరి 24, 2026

# సంపాదకీయం

## రాజ్యాంగ స్ఫూర్తితో రాజకీయ నైతికత

రాజకీయ సంక్షభాలు ప్రజాస్వామ్య వ్యవస్థల సత్య క్షణాలు (మూమెంట్స్ ఆఫ్ ట్రూత్). ఒక ప్రజాస్వామ్య వ్యవస్థ బలమూ, బలహీనతా సంక్షభ సమయంలో వెల్లడవుతాయి. ఈ దృష్ట్యా రాజకీయ ఆలోచనలు కొత్త రీతుల్లో జరిగేందుకు రాజకీయ సంక్షభం ఒక ప్రత్యేక అవకాశం కల్పిస్తుంది. లోతైన, దార్శనిక చింతనకు అదొక సందర్భమవుతుంది. చుట్టుముట్టిన సమస్యలను సమగ్రంగా వివేచించి, భవిష్యత్తులో వాటికి తావివ్వని రీతిలో పరిస్థితులను చక్కదిద్దేందుకు పురిగొల్పుతుంది. అప్పుడు సదరు ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రస్థానం మళ్లీ హేతుబద్ధంగా సాగుతుంది. చెప్పవచ్చినదేమిటంటే ఇప్పుడు మనమూ ఒక రాజకీయ సంక్షభంలో ఉన్నాం. మన ప్రజాస్వామ్యం పతన దిశలో ఉంది. భారత రాజ్యాంగానికి, మన నాగరికతా విలువలకు సవాళ్లు తీవ్రమవుతున్నాయి. అవును, మనం ఒక సంక్షభంలో ఉన్నాం. మన రాజ్యాంగాన్ని, నాగరికతా ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు మన రాజకీయ చింతన సమష్టి భావోద్వేగంతో విప్లవాత్మకంగా పరిణమించాలి. న్యూఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శనను సందర్శించిన మూడు రోజులూ మన ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం భవిష్యత్తును గురించిన ఆలోచనలే నన్ను ఆవహించి ఉన్నాయి. భావాల ఉత్సవంగా కాకుండా అధికార ప్రదర్శనగా మాత్రమే ఏటేటా ఈ పుస్తకాల పండుగ జరుగుతోంది. అరుదుగా దొరికే, విలువైన పుస్తకాలను విక్రయిస్తున్న స్టాల్ ప్రస్తుతం ఒక్కటీ కన్పించలేదు. వివిధ ప్రజా ఉద్యమాలకు సంబంధించిన పత్రికలు, పుస్తకాలు, పోస్టర్లు లభ్యమయ్యే స్టాల్ ఒక్కటి కూడా లేదు. కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్ బృహత్ బొమ్మలూ, తుపాకులు పట్టుకుని తిరుగుతున్న సైనికులూనూ! (పుస్తక ప్రదర్శనలో సైనికులు ఎందుకు ఉన్నారని నన్ను అడగవద్దు సుమా!).

ఇతరుల కంటే ఎక్కువగా కవులు తమ కాలపు సత్యాలను ఆవిష్కరిస్తారని నేను అనుకుంటాను. ఈ భావనతోనే, ప్రభవిస్తోన్న యువ కవులు అద్నాన్ కఫీల్ దర్వేష్ కొత్త కవితా సంపుటి 'లానత్ కా ప్యాలా', పరాగ్ పవన్ పద్యాలు 'జబ్ హార్ హంసీ సందిగ్ధ్ దీ', విహాగ్ వైభవ్ కవితామాల 'మోర్చే పార్ విదాగీత్'ను శ్రద్ధాసక్తులతో చదివాను. రాజకీయ పరాయీకరణ, అణగారిన వర్గాల సామాజిక ఆక్రోశాలను ఈ కవులు తమ కవితల్లో చక్కగా వ్యక్తీకరించారు. అయితే కవిత్వం, ప్రజాస్వామ్యం మధ్య సమస్యాత్మక సంబంధం గురించి అపూర్వానంద్ రాసిన 'కవితా మే జనతంత్ర'కు రాసిన పరిచయంలో 'సమస్యల్లా సమకాలీన కవిత్వం నైరాశ్యాన్ని వ్యక్తం చేసేదిగా ఉండడమేనని' ప్రొఫెసర్ ప్రతాప్‌భాను మెహతా అభిప్రాయపడ్డారు. నిజమే, సమకాలీన కవిత్వం మనలను అప్పుడప్పుడు ఉత్తేజితులను చేస్తుంది. అయితే సమస్యల నుంచి బయటపడే మార్గమేదో చెప్పదు. ఆ మార్గమేదో తెలుసుకోవడానికి రాజనీతి గ్రంథలే సరైనవి. ఈ విషయమై మొదట తప్పక పేర్కొనవలసిన పుస్తకం పార్థా ఛటర్జీ రాసిన 'ఫర్ ఎ జస్ట్ రిపబ్లిక్'. మనం మన ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఈనాడు ఉన్నచోటుకు ఎలా చేరుకున్నాం? అన్న విషయాన్ని నిశితంగా విశ్లేషించిన పుస్తకమది. అయితే ప్రస్తుత సమస్యాత్మక పరిస్థితులను అధిగమించి ముందుకు సాగేందుకు ఆయన సూచించిన మార్గం మనలను సరైన గమ్యానికి తీసుకుపోతుందా అని సందేహిస్తున్నాను. పార్లమెంటేరియన్‌గా మారిన విశ్వవిద్యాలయ ఆచార్యుడు మనోజ్ ఝా పుస్తకం '×అ్రాతీఝఱంవ శీట జఝశ్రీ్‌ఱశీఅ ్రాశీశ్రీ్‌ఱఒం', మణిశంకర్ అయ్యర్ పుస్తకం 'ూ మీఝజవతీఱఒఎ ఱఅ ్రాశీశ్రీ్‌ఱఒం' తప్పక చదవవలసినవి. రాజకీయ చరిత్రకు సంబంధించిన పుస్తకాలు మనకు మరింతగా తోడ్పడతాయి. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సంఘటనలపై కొత్త ఆలోచనలను పురిగొల్పే పుస్తకాలను 'ఓరియెంట్ బ్లాక్ స్వాన్' ప్రచురించింది. '50 ఇయర్స్ ఆఫ్ ఇండియన్ ఎమర్జెన్సీ' వాటిలో ఒకటి. ఆ 'చీకటి రోజుల'నే కాకుండా ప్రస్తుత నిరంకుశ పాలనా ధోరణులనూ అర్థం చేసుకునేందుకు కూడా ఈ పుస్తకం విశేషంగా తోడ్పడుతుంది. ఇప్పుడు విస్మృతమైన ఇద్దరు ధీరోదాత్తుల జీవిత చరిత్రలు తప్పక చదవవలసినవి-- ఒకటి, రాజగోపాల్‌సింగ్ వర్మ హిందీలో రాసిన 'మధు లిమాయే: ప్రతిరోధ్ కా పర్చామ్'; రెండోది, రాధికా కృష్ణన్ రాసిన 'శంకర్ గుహ నియోగి: ఎ పొలిటిక్స్ ఇన్ రెడ్ అండ్ గ్రీన్'. లిమాయే, నియోగి ఏ విలువలను సమున్నతం చేసేందుకు తమ జీవితాలను అంకితం చేశారో ఆ విలువలను ఇప్పుడు మనం గౌరవిస్తున్నామా అన్న సంశయం కలుగుతోంది.

ఆ సమున్నత విలువలకు మూలాధారం భారత రాజ్యాంగం. మన రాజ్యాంగబద్ధ గణతంత్ర రాజ్య నిర్మాణం, మౌలిక సూత్రాలపై వర్తమాన ప్రాబల్య రాజకీయ శక్తులు చేస్తోన్న దాడి సహజంగానే వ్యవస్థాపక ఆలోచనలను ప్రగాఢంగా అధ్యయనం చేసేందుకు, రాజ్యాంగ దార్శనికతను కాపాడేందుకు ప్రజలను పురిగొల్పుతోంది. రోహిత్ దే, అర్నిత్ షాని సంయుక్తంగా రాసిన 'అసెంబ్లింగ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్: ఏ న్యూ డెమోక్రటిక్ హిస్టరీ' అందుకొక నిదర్శనం. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలోని ఉన్నత వర్గాలు మాత్రమే రూపొందించలేదని, సాధారణ ప్రజలు, సమస్త మత సమూహాలవారూ అందులో క్రియాశీలంగా పాల్గొన్నారని ఆ పుస్తక రచయితలు స్ఫూర్తిదాయకంగా విపులీకరించారు. స్పీకింగ్ టైగర్ అనే ప్రచురణ సంస్థ 'భారత రాజ్యాంగ భావాలు' అన్న ఇతివృత్తంతో పలు పుస్తకాలు ప్రచురించింది. నళినీ రాజన్ ('సెక్యులరిజం: హౌ ఇండియా రీ షేప్డ్ ది ఐడియా), ప్రభాత్ పట్నాయక్ (సోషలిజం అండ్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్), జాన్ హారిస్ (లిబర్టీ), రాజ్‌మోహన్ గాంధీ (ఫ్రెటర్నిటీ: కాన్‌స్టిట్యూషనల్ నార్మ్ అండ్ హ్యూమన్ నీడ్), ఆనంద్ తెల్తుంబ్డే (దళిత్స్ అండ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్) మొదలైన మేధావులు భారత రాజ్యాంగ విశిష్టత గురించి విశదీకరించారు. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రశ్న కొంత భిన్నమైనది: మన గణతంత్ర రాజ్యాన్ని సంరక్షించుకునేందుకు రాజ్యాంగంపై ఎంత వరకు ఆధారపడగలం? దీనిపై న్యాయశాస్త్ర పండితుడు గౌతమ్ భాటియా నిశితంగా తర్కించారు. భారత రాజ్యాంగం ఒక నైతిక గ్రంథం కాదని, అధికారాలను రూపొందించి, నిర్వహించేందుకు ఒక నిర్దేశక చట్రమని ఆయన తన 'ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్: ఎ కాన్వర్సేషన్ విత్ పవర్' అన్న పుస్తకంలో వివరించారు. స్థూల రాజ్యాంగ సూత్రాలు, నిర్దిష్ట చట్టాల మధ్య సంబంధాలను వర్తమాన రాజకీయాల నేపథ్యంలో భాటియా విశ్లేషించారు.

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..

మొదటి పేజీ తరువాయి

ముంబయి: అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, నిరుత్సాహకర త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మరోసారి భారీ నష్టాలు చవిచూశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలూ ప్రభావం చూపాయి. దీంతో ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 25,050 దిగువ స్థాయికి చేరుకుంది. దీంతో నిన్నటి లాభాల సంబరం ఒక్కరోజుకే పరిమితమైంది. మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్ల మేర ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.452 కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 82,335.94 (క్రితం ముగింపు 82,307.37) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,471.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 769.67 పాయింట్ల నష్టంతో 81,537.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 241.25 పాయింట్ల నష్టంతో 25,048.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.93 వద్ద మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటెర్నల్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

మార్కెట్ పతనానికి అతిపెద్ద కారణం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండడం. వరుసగా 13వ రోజైన గురువారం 2,550 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. జనవరిలో ఇప్పటివరకు వారు దాదాపు రూ.36,591 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఇది ప్రభావం చూపింది.

లంచం ఆరోపణల కేసులో అదానీ గ్రూప్ ప్రమోటర్లకు సమన్లు పంపేందుకు అమెరికాకు చెందిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో అదానీ గ్రూప్ షేర్లు (అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ వంటివి) 13 శాతం వరకు నష్టపోయాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 91.99కి పడిపోయింది. కరెన్సీ బలహీనపడటం విదేశీ ఇన్వెస్టర్లను మరింతగా అమ్మకాల వైపు నడిపిస్తోంది.

మరోవైపు అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య సుంకాల విషయంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతుండటం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తిస్తోంది. దీనికితోడు సిప్లా, ఇండిగో వంటి దిగ్గజ కంపెనీల త్రైమాసిక ఫలితాలు నిరాశ పరిచాయి. సిప్లా లాభాలు 57% క్షీణించడంతో ఆ కంపెనీ షేర్లు 5 శాతం మేర క్షీణించాయి. ఇండిగో లాభాల్లో 78 శాతం క్షీణత నమోదు కావడంతో కంపెనీ షేరు విలువ 4 శాతం మేర పడిపోయింది.

## స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

మొదటి పేజీ తరువాయి

అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ పాత్ర ఎనలేనిదన్నారు. 565 సంస్థానాలను విలీనం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మార్గదర్శి సిబ్బంది ద్వారా లక్ష మొక్కలు నాటామని.. ఇప్పుడు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో 100 మొక్కలైనా నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారితో ప్రేమగా మెలగాలని సూచించారు.

## భారీ వర్షంలోనే.. సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

మొదటి పేజీ తరువాయి

గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగాయి. ఇలా వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేస్తుండగా.. ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మారుమోగిపోయింది.

పరేడ్‌లో ఈయూ కంటింజెంట్..!

ఈసారి గణతంత్ర దినోత్సవాలకు ఐరోపా సమాఖ్య (ఈయూ) నేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి సైనిక బృందాలు కవాతులో పాల్గొననున్నాయి. అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లతో విరుచుకుపడుతున్న వేళ.. ఐరోపా నేతల భారత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావు' లేరు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. అది నిజమేనా అని సిట్‌ను అడిగా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు.

అడ్డగోలు లీకులను నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయని మీడియాకు నా విజ్ఞప్తి. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని సిట్‌ను అడిగాను. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని సిట్‌ను ప్రశ్నించా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి.. వాళ్లు తెలుసా అని అడిగారు. మమ్మల్ని విచారించడంపై లీకులు వండి మీడియాకు ఇస్తారు. ఈరోజు నన్ను ఎవరితోనూ కలిపి విచారించలేదు. ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావూ' లేరు. మరోసారి విచారణకు పిలుస్తామంటే.. వస్తానని చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు.

## మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే.. శుభాకాంక్షల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛీఝతీఝ ాశీఎవంష్ట్ర) పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి.. తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు.

## తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్

మొదటి పేజీ తరువాయి

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో భాజపా కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సభలో తన చిత్రపటాన్ని పట్టుకొని నిల్చున్న బాలుడిని ఉద్దేశించి మోదీ స్పందించిన తీరు వైరల్‌గా మారింది."ఆ చిత్రపటాన్ని పట్టుకొని చాలాసేపటి నుంచి చిన్నారి నిల్చొనే ఉన్నాడు. అంతసేపు నిల్చుంటే అలసిపోతావు. దాని మీద నీ చిరునామా రాసి, ఆ ఫొటో నాకివ్వు. నేను నీకు లేఖ రాస్తాను. ఆ చిత్రం బాలుడి ప్రేమకు నిదర్శనం. దానిని జాగ్రత్తగా తీసుకురండి" అని మోదీ తన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (్రూ+)కి సూచించారు. దాంతో సభలో ఉన్నవారంతా హర్షం వ్యక్తం చేశారు.

## MSMEలకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

"ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి" అని చంద్రబాబు సూచించారు.

## కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..

మొదటి పేజీ తరువాయి


నెల్లూరు: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో విచారణను సిట్ ముగించింది. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సిట్ విచారణ సాగింది. బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ కీలక సూత్రధారులుగా గుర్తించారు. ఏపీతోపాటు 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఉన్నట్లు సిట్ వెల్లడించింది. ఛార్జిషీట్‌లో 24 మందిని నిందితులుగా సిట్ పేర్కొంది. మరో 12 మంది హస్తం ఉన్నట్లు కోర్టుకు అధికారులు తెలిపారు. తొలుత కల్తీ నెయ్యి కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు భావించాయి.

విచారణలో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతోపాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు.

## సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం: మాజీ మంత్రి హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు(ఝతీఅంష్ట్ర ఝశీ) అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు.




రెండేళ్లు దాటినా.. ఇంకా లీక్ రాజకీయాలే చేస్తారా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలు చరమగీతం పాడతారని వ్యాఖ్యానించారు."సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. ఇంకో చోట 1 మె.వా సోలార్ ఉత్పత్తికి రూ.7కోట్లు కట్టబెట్టారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారు. సింగరేణిలో ఎక్స్‌ప్లోజివ్ కుంభకోణం కూడా జరిగింది. టెండర్లు వేసిన వారితో సీఎం బావమరిది హోటళ్లలో భేటీ అవుతున్నారు. బిడ్లను తెరిచే ప్రక్రియ ఐదారుసార్లు ఎందుకు వాయిదా పడుతోంది" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి నోటిఫికేషన్ వస్తే కార్యాచరణ మొదలు

**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:23,**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. జిల్లాలోని కోడంగల్, తాండూర్, పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీ లలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా మేడ్చల్ మల్కాజి గిరి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఓటర్ జాబితా,



పోలింగ్ కేంద్రాల జాబితా మ్యాపింగ్ చేసి ప్రచురించడం జరిగిందని తెలిపారు. వీటి వివరాలను ఇప్పటికే టీ పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఒక రౌండ్ పరిశీలించినట్లు తెలిపారు. ఆర?లు, ఏఆర?ల ను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉన్నట్లు,పోలింగ్ కేంద్రాల్లో
వెబ్ క్యాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్



నిర్వహణకు భవనాలను పరిశీలించినట్లు తెలిపారు. జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్.ఎస్.టి బృందాలకు మెజిస్ట్రీ రీయల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్, తాండూర్, పరిగి, కోడంగల్, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# జిబిఆర్ లెర్నింగ్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి

**– చిన్నారి "సత్తి వివిక్తా రెడ్డి"ని దీవించిన స్కూల్ బృందం**

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
వసంత పంచమి భారతదేశంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండగ. ఇది మాఘ మాసంలో శుక్లపక్ష పంచమి రోజున జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండుగను సరస్వతీ పూజ, శ్రీ పంచమి అని కూడా అంటారు. ఈ సందర్భంగా శుక్రవారం అనపర్తి జిబిఆర్ లెర్నింగ్ స్కూల్లో హెచ ం భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో ప్రత్యేకంగా అలంకరించి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం లర్నింగ్ స్కూల్లో



చదువుతున్న చిన్నారి సత్తి వివిక్తా రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా తల్లిదండ్రులు శక్తి సంతోష రెడ్డి వాణి ప్రసన్న ఏర్పాటు చేసిన కేకు, స్వీట్లు, చాక్లెట్లు, పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్, స్లేట్ పెన్సిల్స్ సుమారు 100 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వసంత పంచమి రోజున జన్మదినోత్సవం జరుపుకున్న "వివిక్తారెడ్డి"ని హెచ ం భారతి, కల్పనా రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలతో దీవించారు.

# స్వాతంత్ర్యం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు

**– పోరాడి సాధించుకోన హక్కు.**
**–బీజేపీ రాష్ట్ర నాయకులు రవి కుమార్ యాదవ్**

**భారతీయ వెలుగు శేరీ లింగంపల్లి**
భారతదేశ స్వాతంత్ర్యసమరయోధుడు భారతదేశ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ విజ్డమ్ గ్రామార్ హై స్కూల్ లో బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేట్ బోయిని అనూష మహేష్ యాదవ్ సమక్షంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి తదనంతరం స్కూల్ విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహించి బహుమతుల పంపిణీ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తదనంతరం విద్యార్థులకు నగదు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు పోరాడి సాధించుకోనే హక్కు.మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తాను అని ఆ స్వాతంత్ర్య సమరయోధుడు అన్నా మాటలను గుర్తు చేశారు.భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు అన్ని అన్నారు.జననమే తప్ప మరణం లేని మహా నేత భారత దేశ ప్రజల హృదయాల్లో 'నేతాజీ'గా చిరస్థాయిగా నిలచిన అమరుడు అతి కొద్ది సంవత్సరాల ప్రజా జీవితంలో ఎన్నటికీ మరచిపోలేనంతటి అభిమానాన్ని చూరగొన్న మహోన్నత నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ సీనియర్ నాయకులు రమణయ్య,శ్రీధర్ రావు, రవి గౌడ్, వర ప్రసాద్,అజిత్,పవన్,విష్ణు,రాజు ముదిరాజ్,సురేష్ కురుమ,అశోక్,పాలం శ్రీను, రాజు యాదవ్,నర్సింహా యాదవ్,కుమార్,బాలరాజు,మనోజ్,రాజు యాదవ్,వెంకట్,వినయ్,నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేపు 24 తేదీన వికారాబాద్ లో బీసీ సర్పంచ్ ల భారీ సన్మాన సభ

**– గ్రాథలాయ మాజీ చైర్మెన్ జి. లక్ష్మణ్**



**భారతీయ వెలుగు:వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి: 23,**
నూతనంగా సర్పంచులుగా ఎన్నోకోబడిన బిసి కులస్థులకు, సన్మానం కార్యక్రమానికి హాజరుకానున్న ఎంపీ, ఈటెల రాజేందర్, ఆర్. కృష్ణయ్య పలువురు ప్రముఖులు పాల్గొంటారని గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిసె. లక్షణ్ ఓ ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పట్టణంలో ని గౌలికర్ ఫంక్షన్ హాల్ వేదికగా రేపు 24 శనివారం నూతనంగా ఎన్నికైన బీసీ సామాజికవర్గ సర్పంచ్ ల అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా జరగనుందని అయన ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జాతీయ స్థాయి బీసీ నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ సదస్సుకు మల్కాజ్శనివారం జనవరి 24, 2026గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, బీసీ నేతలు బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్వామి గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచ్ లను గౌరవించుకోవడంతో పాటు, స్థానిక సంస్థలలో బీసీల పాత్ర భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.

# పార్కు స్థలాలు కబ్జాల నుంచి విముక్తం







**– గోపాలనగర్శనివారం జనవరి 24, 2026లో హైడ్రా విస్తృత చర్యలు**
**– బి ఆర్ ఎస్ నాయకుల కబ్జాల నుంచి గోపాల్ నగర్ కు విముక్తి**
**–గాదె శివ చౌదరి కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు**

**భారతీయ వెలుగు కుకట్ పల్లి**
నియోజకవర్గంలోని గోపాలనగర్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి హైడ్రా బృందం విస్తృతంగా చర్యలు చేపట్టింది. 10 సంవత్సరాలుగా కబ్జాలకు గురైన విలువైన ప్రభుత్వ పార్కు స్థలాలను గుర్తించి, వాటిని కబ్జాల నుంచి విముక్తం చేసే కార్యక్రమాన్ని హైడ్రా అధికారులు విజయవంతంగా నిర్వహించారు.
టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కుకట్?పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ బండి రమేష్ సుమారు పదిహేను రోజుల క్రితం గోపాలనగర్శనివారం జనవరి 24, 2026లో పర్యటించి, కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులపై జరుగుతున్న అక్రమ కబ్జాలను గుర్తించి, ఆ విషయాన్ని హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ కి తెలియజేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
కృషికి ఫలితంగా, హైడ్రా అధికారులు రంగంలోకి దిగి, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి విముక్తం చేశారు. గత పదేళ్లుగా అక్రమంగా ఆక్రమించబడిన ఈ భూములను ప్రజా వినియోగానికి కాపాడాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ స్థలాలను పార్కులు, ప్రజలకు అవసరమైన సదుపాయాల కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.
ఈ విజయవంతమైన చర్యలకు సంబంధించి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అలాగే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన అడ్వకేట్ సంఘ సంస్కర్త రాధాకృష్ణ కి, లోకల్ నాయకులు ఆర్శనివారం జనవరి 24, 2026కే, సుధీర్,శివరాం, అజయ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్,కిలారి బాబు, మధు,సాంబశివరావు, శ్రీనివాస్ రావు, యకనారాయణ,భాను,చైతన్య, జాలిపత్తి శ్రీకాంత్,స్థానిక ప్రజలు తదితరులు మరియు కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.గోపాలనగర్శనివారం జనవరి 24, 2026లో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ భూముల రక్షణ దిశగా కీలకమైన అడుగుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డి గారిని వివిధ దేవస్థానాలలో జరిపే ప్రత్యేక పూజల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.





**కుత్బుల్లాపూర్ (భారతీయ వెలుగు ప్రతినిధి నరేష్) జనవరి 23**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గణేష్ నగర్ అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బౌరంపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవం ప్రత్యేక పూజల్లో పాల్గొనాల్సిందిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి నిలి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వర్లు గారు, పద్మా రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**– వాహనదారుల భద్రతే ప్రాధాన్యం...**
**సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి**

**భారతీయ ప్రతినిధి కూకట్పల్లి**
రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో కూకట్ పల్లి పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా సీపీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం అత్యంత అవసరమని అన్నారు. కాలం విలువైనది, ప్రాణం అమూల్యం అని పేర్కొంటూ డ్రైవింగ్ సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగించడం, అతివేగం నివారించడం, రాంగ్ రూట్లో ప్రయాణించకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనాలు నడిపితేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్?పల్లి సీఐ కె.వి. సుబ్బారావు, ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్, ఆర్టీసీ అధికారులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి పాల్గొని సీపీ రమేష్ రెడ్డి సేవలను అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి. ప్రసాద్, రమేష్, కెవి రావు, సాయి సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర చాలా విలువైంది....





**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి:23**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠదంగా మారుతుంది. రాజకీయ పార్టీలు తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నంలో ఉండగా 23వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన హారిక నిఖిల్ యాదవ్ శుక్రవారం కౌన్సిలర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి నేను కూడా పోటీ చేస్తానని నాకు కూడా సీటు ఇవ్వాలని బీజేపీ సీనియర్ నాయకుడు సుభాష్ రెడ్డి, గొల్ల భాస్కర్, రమేష్ రెడ్డి లకు అప్లికేషన్ అందజేశారు. అనంతరం హారిక నిఖిల్ యాదవ్ మాట్లాడుతూ నేడు రాజకీయాల్లో యువత పాత్ర చాలా విలువైందని కావున జిల్లా స్థాయి నాయకులు కానివ్వండి, ఇన్చార్జిలు కానివ్వండి నేడు యువతరానికి అవకాశం ఇస్తే చాలా బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ యువత పాల్గొన్నారు.

# ఈనెల 25న ఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో ఈనెల 25న హోమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని



నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలియజేశారు. అమోర్ ఆసుపత్రి, ఆరాధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం దగ్గర ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతోందని తెలియజేశారు. బిపి షుగరు ఈసీజీ కంటి దంత వైద్య పరీక్షలతోపాటు జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 24, 2026

# రాష్ట్ర భవిష్యత్ ఆశాజ్యోతి నారా లోకేష్: మనోజ్ రెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
నాడు యువగళంలో ప్రజా సమస్యలు గుర్తించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న గొప్ప యువ నాయకుడు, రాష్ట్ర భవిష్యత్తు ఆశాజ్యోతి నారా లోకేష్ అని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరం లో ఆంధ్ర ప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా నియోజకవర్గ టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సర్పంచులు గొల్లు హేమ తులసి(కుతుకులూరు), గిరడా గంగాభవాని(రామవరం), సత్తి దేవదాన రెడ్డి, కర్రి చిన్నారెడ్డి, మాజీ జడ్పిటిసి కర్రి శేషారత్నం, పోతంశెట్టి సుభాషిని,ఓగిరెడ్డి రాధ,సత్యనారాయణ రెడ్డి(అన్నవరం) మామిడిశెట్టి శ్రీను, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి ఇంకా పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతికి ప్రత్యేక పూజలు



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
వసంత పంచమి పర్వదినం సందర్భంగా అనపర్తి నల్ల కాలువ వద్ద గల శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు నాగదేవర వెంకటేశ్వర శర్మ (వాసు) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాసాలు జరిపించారు. ఈ సందర్భంగా అర్చకులు వాసు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచమి రోజున అమ్మవారిని దర్శించుకోవడం వలన విద్యార్థులకు విద్యా ప్రాప్తి, జ్ఞాన సిద్ధి కలుగుతాయని తెలిపారు.కాగా వసంత పంచమి సందర్భంగా భక్తులు, విద్యార్థులతో ఆలయం కిటకిటలాడింది.

# నల్లపోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 23:**
కోఠి బ్యాంక్ స్ట్రీట్?, రాణి పార్క్ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో చండీ హోమం నిర్వహించారు. హోమం అనంతరం దేవాలయ కమిటీ, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రామేశ్వర్, నరేష్, విజయ్, పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

# జీహెచ్ఎంసి ఎన్నికల్లో బర్కత్ పుర డివిజన్ బీజేపీ నుంచి సూర్యప్రకాష్ సింగ్



**భారతీయ వెలుగు, హైదరాబాద్,జనవరి 23:**
రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం బర్కత్ పుర డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఎ. సూర్యప్రకాష్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం బర్కత్ పుర లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి లోని బస్తీలు, కాలనీలతో పాటు అనేక ప్రాంతాల్లో బీజేపీని బలపర్చేందుకు గత 15 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం తనను కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దింపేందుకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. బర్కత్ పుర డివిజన్ ప్రజల ఆశీస్సులతో తాను పోటీ చేసి ఘన విజయం సాధిస్తానని ఎ. సూర్యప్రకాష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

# సిట్ విచారణకు నిరసనగా కేటీఆర్ కు బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా మద్దతు..



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని ఫోన్ ట్యాపింగ్ అక్రమ కేసులో సిట్ విచారణకు నిరసన వ్యక్తం చేస్తు కెటిర్ కి మద్దతుగా కూకట్పల్లి నియోజకవర్గం బిఆర స్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా బిఆరస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుకుందాము

## – మీడియా వివక్ష చూపకూడదు





**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:23,**
భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, పురాణాలను, ఇతిహాసాలను, మన ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు నడుము బిగించాల్సిన అవసరం ఆసన్నమైందని, దేశ సంరక్షణ నే మన రక్షణగా భావించి అందరూ పాల్గొనాలని పలువురు వేద పండితులు, కుల సంఘాల పెద్దలు సాంప్రదాయ బద్దులు కోరుతున్నారు. శుక్రవారం నారాయణఖేడ్ నుండి పండరిపూర్ వరకూ దిండి పాద యాత్ర వెళ్తుందని కొన్ని వేల మంది భక్తులు ఈ యెక్క యాత్రలో భక్తి శ్రద్ధలతో అడుగు తీసి అడుగు వేస్తూ వెళ్లారు. పండలిపూర్ నందు వెలసిన ఆ పుండరీఖున్ని దర్శించేందుకు పాదయాత్ర కొనసాగుతుంది. ఈ యాత్రలో భజనలు, కీర్తనలు, కోలాటం భక్తి గేయాలు ఆలపిస్తూ యాత్ర ముందుకు సాగుతుంది. ప్రారంభం నుండి వేల సంఖ్యలో భక్తులు లింగ భేదం లేకుండా, చిన్న పెద్దలు సద్దుల తో బయలుదేరారు. మార్గమధ్యన న లెక్కకుమించిన ప్రజలు ఈ యాత్రలో చేరుతారు. పండరిపూర్ చేరే లోపు లక్షల్లోకి భక్తుల సమూహం ఏర్పడుతుందని భక్తులు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, చేత్తిషగడ్ రాష్ట్రాలనుండి ఈ దేవాలయానికి భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మళ్ళీ ముడుపులు కట్టుకొని తిరిగి వారి –వారి గ్రామాలకు చేరుకుంటామని తెలిపారు. కానీ మన హిందూ ధర్మం యొక్క యాత్రని ఏ ఒక్క టీవీ చానల్స్, పత్రికలు చూపవని, అసలు ఏ దైవాణ్ణి ఆరాధించంలో మన సనాతన ధర్మంలో స్పష్టంగా ఉన్నందునే మనము ముక్కోటి దేవతలు మొక్కుతామణి తెలిపారు. ఇప్పటికైనా మీడియాలో స్వదేశానికి, సంస్కృతికి వ్యతిరేకంగా ప్రకటనలు, ప్రచారం చేస్తూ... పరదేశాల దేవువుళ్లను పొగడడం మానుకోవాలని హితవుపలికారు. మాకు ప్రచారం చెయ్యకపోహినా పర్వాలేదని, పరమతాలు గొప్పవని మా గ్రామాలకు వచ్చే పత్రికలను, చానళ్ళను, వ్యక్తులను ఇక మీదట తగిన బుద్ధి చెపుతామని హేచ్చరించారు.

# నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ, తాండూర్ ఎమ్మెల్యే







**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:23,**
రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తాండూర్ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శుక్రవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఇంద్ర చౌక్ నుండి ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ మీదుగా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు నిబంధనలపై నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఇళ్లు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతాయని గుర్తు చేశారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు అతివేగాన్ని నియంత్రించు కోవాలని, 'వేగం కంటే ప్రాణం మిన్న' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం అనేది భయం వల్ల కాకుండా, బాధ్యతగా భావించాల ని పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రాణాంతక మని, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డిశనివారం జనవరి 24, 2026ఎస్?పి. యాదయ్య, టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సిశనివారం జనవరి 24, 2026ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు జాతీయ స్థాయిలో మరో ఉద్యమం

**– సామాజిక న్యాయం కోసం బీసీల ఆత్మగౌరవ పోరాటానికి దేశవ్యాప్త పిలుపు**
**– జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి**





**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 23:**
పార్లమెంటులో ఓబీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించుకునే వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఓబీసీ సెమినార్శనివారం జనవరి 24, 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ అడిషనల్ కలెక్టర్ రాజేశం, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సీపీఐ అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరమణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ఉద్యమ నేతలు, మేధావులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరి వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో వెంటనే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అది ఓబీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా రగిలిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా బీసీలు తమ హక్కులు సాధించుకుంటారని హెచ్చరించారు. బీసీ వర్గాల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి నాంది పలుకుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి, చట్టసభల్లో న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చి షెడ్యూల్–9లో చేర్చకపోతే, అన్ని రాష్ట్రాల్లోని బీసీ మద్దతుదారులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు ఇప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం రాజకీయ కుట్రేనని విమర్శించారు.

బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనేక పార్టీలు గతంలో చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేస్తూ, ఇప్పటి పాలకులు కూడా ఆ పాఠాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సామాజిక న్యాయం సాధించే వరకు, చట్టసభల్లో ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కే వరకు ఈ పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవ ఉద్యమం రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**– కార్మికులకు ఇవ్వాల్సిన సౌకర్యాలు ఇవ్వడం లేదు**
**– నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు బతికేదెలా.**
**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్**
**– కోహీర్ ఎంపీడీవో కార్యాలయం ముందు CITU ఆధ్వర్యంలో ధర్నా**







**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి :23**
కోహీర్ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఏడు నెలల వరకు వేతనాలు రాక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఏరకంగా బతుకుతారని, కనీసం పట్టించుకోకపోవడం సరైనది కాదని తక్షణమే పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు ఈ సమస్య పరిష్కారానికి ఎంపీడీవో కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీఓ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని కొన్ని గ్రామాల్లో మూడు నెలల నుంచి ఏడు నెలల వరకు వేతనం రావలేదని ఇప్పటివరకు కనీసం యూనిఫామ్ ఇవ్వలేదని కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనెలు గ్లౌజులు బెల్లం లాంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఎంపీడీవో ఎంపీఓ గారు మాట్లాడుతూ వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎక్కడ ఆలస్యం జరిగిందో చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ ౧.సురేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ నర్సింలు కోశాధికారి ఖలీల్, CITU నాయకులు మహమ్మద్ అలీ, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీళ్లే...తాగుతున్నామా

» ఇంద్రశేకర్ సింగ్
» నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్
» వ్యవసాయ విధానాల విశ్లేషకులు



**భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ**
ఇటీవల కొత్త ఏడాది సంబరాల నడుమ చోటుచేసుకున్న జల కాలుష్య దుర్ఘటనలు కలకలం రేపాయి. దేశంలో అత్యంత శుభ్రమైన నగరంగా రికార్డులకెక్కిన ఇండోర్ లో తాగునీరు కలుషితమై పలువురు మరణించారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్ లో కలుషిత తాగునీటితో దాదాపు వంద మంది టైఫాయిడ్ బారినపడ్డారు. భారతీయ సిలికాన్ వ్యాలీగా ప్రసిద్ధిపొందిన బెంగళూరులో తాగునీరు మురుగు వాసన వస్తోందని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మరి, ఇలాంటి సమస్యలకు పరిష్కారమేంటి జల కాలుష్యం కారణంగా ప్రాణనష్టం సంభవించడం తరహా దుర్ఘటనల్లో బాధితులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించడం ద్వారా ఆదుకునే ప్రయత్నాలు మంచివే. అయితే, సమస్య అంతటితో తీరిపోదు. శాశ్వత పరిష్కారాల్ని గుర్తించాలి. రాజకీయాలకు తావులేకుండా, స్థిమితంగా ఆలోచించి పరిష్కారాలు వెదకాలి. వివిధ జాతీయ తాగునీటి కార్యక్రమాల్లో లోపాలేమైనా ఉన్నాయా అనేది తరచి చూసుకోవాలి. వాటి పరిష్కారానికి పటిష్ఠ చర్యలు తీసుకోవాలి. కలుషిత నీటితో మరెవరి ప్రాణాలూ పోకుండా జాగ్రత్త పడాలి. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ లో రూ.67వేల కోట్లు కేటాయించిన జల్ జీవన్ మిషన్ సఫలం కావాలంటే ఇలాంటి లోపాలను పరిహరించాలి. వాటికి బాధ్యులైన అధికారులు, సాంకేతిక సిబ్బందిని కోర్టులో విచారించి శిక్షలు వేయించాలి. మరోవైపు, వేసవిలో తాగునీటికి డిమాండ్ పెరిగి, సరఫరా తగ్గే అవకాశాలున్నాయి. అందుకని ఇప్పటి నుంచే పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. ఈ మేరకు దీన్ని కేంద్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించి వివిధ జిల్లాల్లో కాలువలు, చెరువుల పునరుద్ధరణ, సంరక్షణ పనులను ఉపాధి పథకం కింద చేపట్టాలని ఆదేశించింది.

### వాతావరణ మార్పుల ప్రభావం

దేశ జనాభాలో సగంమందికి 2030నాటికి శుభ్రమైన తాగునీటికి కొరత ఏర్పడుతుందని నీతి ఆయోగ్ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ మార్పులు, కాలుష్యం నీటి సరఫరాను కుదించివేస్తూ కలుషిత జలాలకు కారణమవుతున్నాయి. 2025-26లో దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవగా, హిమాలయ ప్రాంతంలో హిమానీ నదాలు కరిగిపోతూ, మంచు కురవడం తగ్గిపోయింది. హిమాచల్, ఉత్తరాఖండ్ లలో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు హిమపాతం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇలాంటి పరిస్థితులకు వాతావరణ మార్పులే కారణంగా నిలుస్తున్నాయి. నదుల్లోకి పట్టణాల మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు చేరిపోతున్నాయి. నదుల్లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిగిపోతున్నాయి. నదీ తీరాలు ఆక్రమణకు గురవుతున్నాయి. పారిశ్రామిక స్థాయిలో వ్యవసాయం, వరి, చెరకు సాగుకు భారీ సబ్సిడీల వల్ల వర్షాభావ ప్రాంతాల్లో సైతం పంటల కోసం భూగర్భ జలాలను తోడివేయడం మితిమీరింది. ఫలితంగా భూగర్భ జలమట్టాలు లోలోతులకు దిగిపోతున్నాయి. దీనివల్ల భూమి కుంగిపోతోంది. ఇలా దుర్వినియోగం, కాలుష్యం, వాతావరణ మార్పులు వంటివన్నీ కలగలిసి జల వనరులు హరించుకుపోవడానికి కారణమవుతున్నాయి. మరోవైపు సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకూ నీటి కొరత ఏర్పడుతోంది.



ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరా, నదుల అనుసంధానం వంటివి తాత్కాలిక పరిష్కారాలే తప్ప శుభ్రమైన తాగునీటి సరఫరాకు భరోసా ఇచ్చే మార్గాలు కావు. ప్రభుత్వం సరఫరా చేసే పైపులైన్ల ద్వారా కూడా కలుషిత జలం ఇళ్లకు చేరి ప్రజలను అనారోగ్యంపాలు చేస్తోందని తాజా ప్రమాదాలు చాటి చెబుతున్నాయి. ఇక సరికొత్త పంథా చేపట్టక తప్పదు. అదే నీటి సరఫరాకూ గాంధేయ గ్రామ స్వరాజ్య సిద్ధాంతాన్ని వర్తింపజేయడం. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కేంద్రీకరణ, ప్రైవేటీకరణ మార్గాల బదులు వికేంద్రిత సాముదాయిక జల నిర్వహణ పద్ధతులను చేపట్టాలి.

ఇందుకు ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాలి. ప్రజల చేతికే జలస్వరాజ్యం బాధ్యతలను అప్పగించి శుభ్రమైన తాగునీటికి భరోసా సాధించాలి. స్థానిక జలవనరుల రక్షణ, వాననీటి సంరక్షణకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకాల అమలు బాధ్యతను గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి. ఆ పథకాలకు కేటాయించిన నిధులను వెచ్చించి, ఆశించిన ఫలితాలను సాధించే బాధ్యతనూ అప్పగించాలి. కొన్ని గ్రామాలు కలిసి సాముదాయిక జలాశయాలను ఏర్పాటు చేసుకుని, వాన నీటిని సంరక్షించుకునేలా ప్రేరణ అందించాలి. అంటే జల నిర్వహణ బాధ్యతను స్థానిక స్వపరిపాలన సంస్థలకు అప్పగించాలి. భూగర్భ జలాల పునరుద్ధరణను గ్రామాల చేతికే ఇవ్వాలి. మట్టికట్టలు పోయడం, వాన నీటిని నేలలోకి ఇంకించి భూగర్భ జలాలను పునరుద్ధరించాలి. జిల్లా స్థాయిలో పట్టణాలు, బ్లాకులను అనుసంధానించి ఉపరితల, భూగర్భ జల సంరక్షణ బాధ్యతను అప్పగించాలి. ఇలా జిల్లాల్లో తాగునీటి లభ్యత ఉండేలా చూడాలి. గ్రామాల స్థాయిలోనే నీటి నాణ్యతను సంరక్షించాలి. కలుషిత జలాల వల్ల వ్యాధులు విరుచుకుపడినా, నీటి కాలుష్యం ఏర్పడినా స్థానికులను మొబైల్శనివారం జనవరి 24, 2026 ఫోన్ల ద్వారా వెంటనే హెచ్చరించి, నివారణ మార్గాలను తెలిపే ఏర్పాట్లు చేయాలి.

### నీటి నిర్వహణే కీలకం

మన సంస్కృతి ప్రకృతిని ఆరాధిస్తుంది. ప్రజాస్వామ్య లక్షణం మన నాగరికతలోనే ఉంది. ఈ లక్షణాలను ఆధారంగా చేసుకుని జల స్వరాజ్యం సాధించాలి. పూడుకుపోయిన కుంటలు, చెరువులను యుద్ధప్రాతిపదికపై పునరుద్ధరించాలి. ఆయకట్టు ప్రాంతాల్లో అడవులు పెంచి సహజసిద్ధమైన రీతిలో నీటి వనరులను పునరుద్ధరించాలి. పొలాలను అమితంగా నీటిని తాగే పరిస్థితి నుంచి నీటిని ఇముడ్చుకునే స్థాయికి చేర్చేలా చర్యలు తీసుకోవాలి. సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించి పొలాలను కూడా నీటి సంరక్షణలో అంతర్భాగంగా మార్చాలి.

నగరాలన్నీ తప్పనిసరిగా వాన నీటి సంరక్షణ విధానాలు రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలి. కాంక్రీటు అరణ్యాల్లా మారిన మన నగరాల్లో కురిసిన వాన నేరుగా డ్రైనేజీల్లోకి పారుతోంది. వాన నీటిని భూగర్భంలోకి ఇంకించి, నీటి సంరక్షణ సాధించాలి. జల సంరక్షణ విషయంలో కలిసికట్టుగా కృషి చేయాలి. మన సంస్కృతీ ప్రబోధాన్ని పాటించి జల వనరులను కాపాడుకోవాలి. భారీ నీటిపారుదల ప్రాజెక్టులకన్నా, గ్రామస్థాయిలో నీటి కుంటలు, చెరువుల సంరక్షణ, సాముదాయిక నీటి నిర్వహణే ప్రస్తుతావసరం.

## మహర్షి విద్యా మందిర్ ఘనంగా 25 వ వార్షికోత్సవం






**భారతీయ వెలుగు హైదరాబాద్, జనవరి 23:**
లోని కొండాపూర్ లోని మహర్షి విద్యా మందిర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల రజతోత్సవ సంవత్సర ముగింపుకు ప్రతీకగా నిలిచింది.నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు చదువుతున్న 2500 మందికి పైగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గురుపూజ, విద్యార్థుల ప్రార్థనా గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి.పాఠశాల ప్రిన్సిపాల్ వసంతి పరశు రామన్ సభకు హాజరైన అతిథులు, తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల 25 ఏళ్ల ప్రస్థానం, సాధించిన అభివృద్ధి, విద్యారంగంలో అందించిన సేవలపై సంక్షిప్త నివేదికను సమర్పించారు. పాఠశాలలో అమలవుతున్న అతీంద్రియ ధ్యాన కార్యక్రమం, మహర్షి మహేష్ యోగి ప్రతిపాదించిన చైతన్య ఆధారిత విద్యా విధానం గురించి ఆమె వివరించారు.మహర్షి విద్యా సంస్థల చైర్మన్ బ్రహ్మచారి డాక్టర్ గిరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమం తప్పకుండా అతీంద్రియ ధ్యానం అభ్యసించడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొంటుందని అన్నారు. మహర్షి విద్యా మందిర్ పాఠశాలల్లో అతీంద్రియ ధ్యానం, యోగా పాఠ్య ప్రణాళికలో భాగంగా ఉండటం విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు దోహదపడుతోందని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్.కె. జయచంద్ర, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశభక్తి, భక్తి, జానపద ఇతివృత్తాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణలుగా 'కృష్ణ లీలలు', 'శ్రీవారి వైభవం' నిలిచాయి. శ్రీకృష్ణుని బాల్య లీలలను అందంగా చిత్రించిన 'కృష్ణ లీలలు' అందరి మనసులు దోచుకోగా, కూచిపూడి నృత్య రూపకంగా ప్రదర్శించిన 'శ్రీవారి వైభవం'లో తిరుమల ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య మహిమను, వివిధ సేవలను అద్భుతంగా ఆవిష్కరించారు.

## ఓటు హక్కు పౌరులకు భలమైన ఆయుధం

**– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



**భారతీయ వెలుగు:వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి: 23,**
ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారము వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలులో 16.వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశము నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యం పై అచంచలమైన విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్ష పాతమైన, శాంతియుతమైన ఎన్నికల గౌరవాన్ని కాపాడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రతి ఎన్నికలలోనూ నిర్భయంగా ఓటు వేస్తామని దీని ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నాము. నా భారతదేశం – నా ఓటు, భారతీయ ప్రజాస్వామ్యానికి పౌరుడే కీలకం.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతనుగుర్తించాలని పంచాయతి నుండి ప్రసిడెంట్ వరకు ఓటు ద్వారానే ఎన్నుకో బడునని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ రాజేశ్వరి, సుదీర్, డిఆరశనివారం జనవరి 24, 2026 మంగిలాల్, జిల్లా స్వీప్ అధికారి సత్తార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు లీగల్ నోటీసు

**– సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై నిరాధార ఆరోపణలు**
**– క్షమాపణ చెప్పకుంటే పరువు పది కోట్ల పరువు నష్టం వేస్తానని హెచ్చరిక**









**భారతీయ వెలుగు:వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:23,**
తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించిన వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కు లీగల్ నోటీసులు పంపించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. శుక్రవారం తన వ్యక్తిగత న్యాయవాది ద్వారా పంపినట్లు సోసియల్ మీడియాలో నోటీసు పత్రాలు చక్కర్లు కొడుతున్నాయి. మానసికంగా క్షోభ పెట్టినందుకు పదికోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణ చెప్పాలి, లేకపోతే చట్టం ప్రకారం న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు ఉంటాయని సారాంశం.

తన లాయర్ ద్వారా నోటీసులు పంపించిన గడ్డం ప్రసాద్ కుమార్ మెతుకు ఆనంద్ జనవరి 14, జనవరి 19, 2026 తేదీలలో మీడియా సమావేశాలలో నిర్లక్ష్యంగా మాట్లాడుతూ తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటుగా తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విదంగా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటిసులో పేర్కొన్న గడ్డం ప్రసాద్ కుమార్. జనవరి 19న మీడియా సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ శాసన వ్యవస్థ లో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విదంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది రాజ్యాంగ బద్ధమైన పదవిని అవమానించడమే. అదేవిధంగా వికారాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారనే కట్టు కథలు అల్లారు. జనవరి 14, 2026న మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర మైన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో, రాజకీయ వ్యవస్థలో ఇతరుల పై విమర్శలు చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రాజ్యాంగం కల్పించింది. కానీ నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం అత్యున్నత పదవులను అవమానించడం, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నంగా అవుతుందని, ఇలాంటి చర్యలను సమాజంతో పాటుగా, న్యాయస్థానాలు కూడా సమర్ధించవు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 499, 500 ల ప్రకారం దురుద్దేశ ఆరోపణలు చేసినవారు శిక్షార్హులు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే అవుతుందని, అసత్య ఆరోపణలతో నా మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్ పది కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటుగా ఏడు రోజులలో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు తెలపాలని లేకపోతే న్యాయస్థానం ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయవాదుల ద్వారా (పోస్ట్) లో లీగల్ నోటీసులను పంపిన గడ్డం ప్రసాద్ కుమార్.

## పంచశీల పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో గల పంచశీల ఉన్నత పాఠశాలలో గాయత్రి పరివార్ వారి అధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసులు, డి. అనిత,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో రోడ్డు పనులపై అధికారుల నిర్లక్ష్యం

**తవ్వి వదిలేసిన రోడ్లతో ప్రజలకు నరకయాతన -- తక్షణ చర్యలు తీసుకోవాలని డీఈను కలిసిన ఆకుల సతీష్ టీం**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ?ంసి సుభాష్‌నగర్ 130 డివిజన్ భవానీనగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి నెలల తరబడి తిరిగి రోడ్లు వేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాంక్షన్ పొందిన రోడ్డు, డ్రైనేజీ పనులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తవ్విన రోడ్ల కారణంగా వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు.ఈ సమస్యలపై స్పందించిన ఆకుల సతీష్ టీం, స్థానికులతో కలిసి కొంపల్లి సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్‌ను కలిసి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసింది. రోడ్డును కబ్జా చేసిన వ్యక్తికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం, లేఅవుట్‌కు విరుద్ధంగా కబ్జా జరిగితే హైడ్రా (న్ణ=ూా) అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని తెలిపారు.

అదేవిధంగా, సమస్య లేని ప్రాంతాల్లో కనీసం 80 మీటర్ల వరకు అయినా రోడ్డు, డ్రైనేజీ పనులు వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డిని ఫోన్ ద్వారా కోరినట్లు తెలిపారు.

## సైబర్ సిటీ రమేష్ రెడ్డికి అభినందనలు తెలిపిన పురేందర్ రెడ్డి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హాజరైన సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు సూర్యనారాయణ జి ప్రసాద్ రమేష్ కెవి రావు సాయి సతీష్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 49 శుక్రవారాలుగా నిర్విరామంగా అన్నప్రసాద వితరణ

– వసంత పంచమికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమం





**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 23**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల ప్రముఖ పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో గత 49 శుక్రవారాలుగా నిర్విరామంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సేవా కార్యక్రమం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తుల నుంచి విశేష స్పందన పొందుతోంది.
49వ శుక్రవారం సందర్భంగా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా అన్నప్రసాద వితరణను నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ,
"ఆలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పేపర్ ప్లేట్లు, డిస్పోజల్ గ్లాసులు పూర్తిగా నివారించి, మోదుగాకులు లేదా అరటాకుల విస్తార్లలో భోజనం వడ్డిస్తున్నాం. ఇది భక్తి సేవతో పాటు ప్రకృతి సంరక్షణకు కూడా తోడ్పడుతుంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల చంద్, దూలం రాజయ్య, దూలం వెంకటేష్, గాండ్ల లింగయ్య, అర్సం శ్రీనివాస్, ముద్దసాని మల్లయ్య, దూలం రమేష్ తో పాటు పలువురు గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృష్ణవేణి విద్యా సంస్థలలో సామూహిక అక్షరాభ్యాసం





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
కృష్ణవేణి విద్యాసంస్థలలో శుక్రవారం వసంత పంచమి చదువుల తల్లి సరస్వతి మాత పుట్టినరోజు (వసంత పంచమి) పురస్కరించుకొని అడ్డగుంటపల్లి, ఎన్టిపిసిలో చిన్నారి పిల్లల చేత సరస్వతీ మాత కటాక్షము లభించుటకై చిన్నారి పిల్లల చేత పలక బలపం పట్టుకొని వేదమంత్రాలతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి, వేద పండితులైన శ్రీ సంతోష్ సమక్షంలో పాఠశాలలో గల సరస్వతీ మాత విగ్రహానికి పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి వారి పిల్లలను వేద పండితులైన సంతోష్ సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పిల్లలను పలక బలపం పట్టుకొని ఓనమాలను పలకపై దిద్దించారు. అంతేకాకుండా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతిలో అడుగుపెడుతున్న సందర్భంగా వాళ్లకు కూడా వేదపండితులు సంతోష్ చేత పూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోషకులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందమును పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

- 40 గొర్రెలు స్వాధీనం
- చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
చందుర్తి మండలం మర్రిగడ్డ శివారులో ఈనెల 11న గొర్రెలను దొంగతనం చేసిన అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం చందుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న గంభీరావుపేట గ్రామానికి చెందిన బుర్రబోయిన కుంటయ్య, లంబ తిరుపతి, ఎక్కలదేవి పర్వతాలు తమ గొర్రెలను మర్రిగడ్డ గ్రామా శివార్లో మంద పెట్టుకోగా, గుర్తుతెలియని దొంగలు 20 గొర్రెలను దొంగిలించినారని చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా చందుర్తి ఎస? రమేష్, పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో నిందితులైన కోట పోచయ్య గోల్లేని కుమార్, అనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గత కొన్ని రోజుల నుండి, సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కార్, ట్రాలీ, ఆటోలో గొర్రెలను దొంగతనం చేస్తున్నామని తెలిపారని, మిగతా ఇద్దరు నిందితుల పరారీలో ఉన్నారని సిఐ తెలిపారు. నిందితులపై తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గొర్రెల దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నారని, కేసులు ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నాయని, చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన చందుర్తి ఎస్,ఐ రమేష్,కానిస్టేబుల్ రవి, ప్రమోద్, మనోహర్ లను సిఐ అభినందించారు.

# 7వ వార్డు - మార్పుకు సంకల్పం



పంతాటి రవీందర్ -- పోరాటమే నా రాజకీయము
ఇది సాధారణ ఎన్నిక కాదు.
ఇది నిర్లక్ష్యానికి శిక్ష, అవినీతికి చెక్, అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్.
ప్రజల సమస్యలపై సంవత్సరాలుగా ప్రశ్నించిన గొంతూ
ఇప్పుడు ప్రశ్నలతో కాదు -- పరిష్కారాలతో పాలించే నాయకత్వంగా ముందుకు వస్తోంది.
ఆ గొంతే పంతాటి రవీందర్.
సీనియర్ జర్నలిస్టుగా అధికారాన్ని ప్రశ్నించాడు.
ఇప్పుడు కౌన్సిలర్?గా ప్రజల హక్కులు సాధించేందుకు అధికారాన్ని నడిపిస్తాడు.
పదవుల కోసం కాదు -- ప్రజల భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు.
లిలి"మీ ఓటు నాకు అధికారం కాదూ
మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత"లిలి
-- ఇదే నా రాజకీయ ప్రమాణం.
తాగునీరు లేకపోతే -- ప్రశ్నిస్తాను.
డ్రైనేజీ నిలిచిపోతే -- పోరాడతాను.
రోడ్లు గుంతలమయమైతే -- పని చేయిస్తాను.
అభివృద్ధి ఫైళ్లలో ఆగితే -- గడ్డమీదకి తెస్తాను.
ఫైళ్లలో అభివృద్ధి కాదూ
ప్రతి వీధిలో అభివృద్ధి -- ఇదే నా లక్ష్యం.
అవినీతి లేని పాలన,
భయంలేని పోరాటం,
రాజీ లేని అభివృద్ధి --
ఇదే పంతాటి రవీందర్ రాజకీయ విధానం.
"24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ కావాలంటే --
ఆ పేరు పంతాటి రవీందర్".
పార్టీలకు అతీతంగా 7వ వార్డు అభివృద్ధే నా అజెండా.
స్వార్థ రాజకీయాలకు కాదు -- ప్రజా రాజకీయాలకు నేను ప్రతినిధిని.
మహిళలకు భరోసా,
యువతకు దిశ,
వృద్ధులకు గౌరవం,
పేదలకు అండ --
ఇదే నా నాయకత్వ నిర్వచనం.
లిలి"గెలిచిన తర్వాత కాదూ
ఇప్పటి నుంచే మీ మధ్యనే ఉంటాను.
మీ బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా --
మీ కష్టాల్లో ముందు నిలుస్తాను"లిలి.
ప్రజల నమ్మకమే నా శక్తి.
ప్రజల ఆశీర్వాదమే నా విజయం.
- 7వ వార్డు మార్పు కోరుకుంటే
పోరాట నాయకుడిని గెలిపించండి.

-- మీ శ్రేయోభిలాషి
పంతాటి రవీందర్
సదా మీ సేవలో

## వసంత పంచమి పర్వదినాన విద్యార్థులకు విద్యా దీపం వెలిగించిన పిజెఆర్ సేవా కార్యక్రమం




**మోతుక్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్కులు, పెన్నులు, స్టేషనరీ, ఫ్రూట్స్ పంపిణీ**
వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మోతుక్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో పొనగంటి రవికుమార్ (పిజెఆర్) ఆధ్వర్యంలో ప్రశంసనీయమైన సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నోట్?బుక్కులు, పెన్నులు, వివిధ రకాల స్టేషనరీ సామగ్రితో పాటు పౌష్టికాహారంగా ఫ్రూట్స్?ను పంపిణీ చేశారు.
విద్యే నిజమైన ఆయుధం -- పిజెఆర్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొనగంటి రవికుమార్ (పిజెఆర్) మాట్లాడుతూ,
"విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే నిజమైన ఆయుధం. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి" అని అన్నారు.
విద్యార్థుల్లో ఉత్సాహం -- తల్లిదండ్రుల హర్షం
పండుగ రోజు పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. అవసరమైన విద్యాసామగ్రి అందడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు కూడా పిజెఆర్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడం సమాజానికి మంచి సందేశమని పలువురు కొనియాడారు.
వసంత పంచమి రోజున అర్థవంతమైన సేవ
విద్య, విజ్ఞానానికి ప్రతీక అయిన వసంత పంచమి రోజున విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేయడం ఎంతో అర్థవంతమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు
ఈ సేవా కార్యక్రమంలో
ఆకుల పోశయ్య, పొనగంటి సతీష్, సిరియాల విజయ్, ఆకుల తిరుపతి, కడెం సురేష్, కడెం సతీష్, ఏ.బూసి అజయ్, ఆకుల వంశీ, పంజ రవి, బోనగిరి అరుణ్, బోనగిరి ఉదయ్, పచ్చిమట్ల భాను ప్రసాద్, బోనగిరి సాయిచరణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సమాజానికి ఆదర్శంగా పిజెఆర్ సేవా మార్గం
పిజెఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.సంపత్ కుమార్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పూల మొక్క అందించి, మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మున్సిపల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా కే సంపత్ కుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో కార్యాలయంలోనే ఉంటానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర స్ పార్టీలో చేరిన పలువురు యువకులు





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని 26వ వార్డుకు చెందిన పలువురు యువకులు బిఆర?స్ పార్టీ సినియర్ నాయకులు ఇన్నాడి సత్యనారాయణ రెడ్డి, చీటి రాధాకిషన్ రావు ఆధ్వర్యంలో సుమారు 30మంది యువకులు శుక్రవారం బిఆర?స్ నియోజక వర్గ ఇంఛార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బిఆర?స్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చందనం శ్రీనివాస్ తో పాటు 30 మంది యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు 26వ వార్డు కౌన్సిలర్ ఆభ్యర్ది గా మామిండ్ల జమున-కనకరాజుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు,ఆంజత్ పాషా,దుర్శేట్టి ప్రేమ్ చారీ,బోల్గం దేవరాజు తదితరులు ఉన్నారు.

# వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 23**
రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో సరస్వతి పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసము చేశారు. నూతనంగా అక్షరాభ్యాసం చేపించిన చిన్నారులకు పలక బలపం తోపాటు వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ , పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# కోరా, జాన్సన్, ఎ.ఎన్.సి. లలో ఘనంగా వసంతపంచమి వేడుకలు




**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 23**
వసంత పంచమి వేడుకలను కోరా, జాన్సన్,ఎ.ఎన్.సి పాటశాలలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రెడ్డి, రాంరెడ్డి, సింహాచలం ,హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, విద్యార్థులు, తల్లితండ్రులు ,ఉపాధ్యాయలు కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు. పాటశాల యాజమాన్యం కొత్తగా వచ్చిన పిల్లలకి పలకలు, పెన్నులు, మిటాయిలు పంచిపెట్టి అక్షరాభ్యాసం చేయించారు . డైరెక్టర్లు హరికృష్ణ , సంతోషరెడ్డి మాట్లాడుతు అమ్మవారి పుట్టినరోజున విద్యార్థులు పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవతరగతిలోకి అడుగుపెడుతున్నందుకు శుభకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమానికి విచ్చేసినా తల్లితండ్రులకి అభినందనలు తెలియచేసి కొత్తగా చేరిన విద్యార్థులకి అమ్మవారి ఆశీస్సులు జ్ఞానం యెల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారి శ్లోకాలు నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి దగ్గర కొత్త పుస్తకాలు పెన్నులు పెట్టుకొని అమ్మవారి కృపకి పాత్రులయ్యారు.

# చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు జాతీయ స్థాయిలో మరో ఉద్యమం

» సామాజిక న్యాయం కోసం బీసీల ఆత్మగౌరవ పోరాటానికి దేశవ్యాప్త పిలుపు
» జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
పార్లమెంటులో ఓబీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించుకునే వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఓబీసీ సెమినార్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ అడిషనల్ కలెక్టర్ రాజేశం, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సీపీఐ అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరమణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ఉద్యమ నేతలు, మేధావులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరి వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో వెంటనే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అది ఓబీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా రగిలిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా బీసీలు తమ హక్కులు సాధించుకుంటారని హెచ్చరించారు. బీసీ వర్గాల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి నాంది పలుకుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి, చట్టసభల్లో న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చి షెడ్యూల్--9లో చేర్చకపోతే, అన్ని రాష్ట్రాల్లోని బీసీ మద్దతుదారులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు ఇప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం రాజకీయ కుట్రేనని విమర్శించారు.
బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనేక పార్టీలు గతంలో చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేస్తూ, ఇప్పటి పాలకులు కూడా ఆ పాఠాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సామాజిక న్యాయం సాధించే వరకు, చట్టసభల్లో ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కే వరకు ఈ పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవ ఉద్యమం రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు.

# జమ్మికుంట ప్రజాసేవే లక్ష్యంగా ముందడుగు..

## - డాక్టర్ సురంజాన్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
జమ్మికుంట పట్టణంలో నిరుపేదల వరంగా గుర్తింపు పొందిన డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా, సామాజికంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. వైద్య వృత్తిలో ఎన్నో ఏళ్లుగా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది కుటుంబాలకు ఆశగా నిలిచిన ఆయన ఇప్పుడు ప్రజాసేవను మరింత విస్తృతంగా చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో పేదల జీవితాల్లో వస్తున్న మార్పు తనను ఆకట్టుకున్నాయని డాక్టర్ సూరంజన్ తెలిపారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న పతకాలని చూసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన న్యాయం జరుగుతోంది అని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, అలాగే ఒడితల ప్రణవ్ చేస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణనిచ్చాయి అని,ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వైద్యుడిగా చేసిన సేవను, ఇకపై ప్రజాప్రతినిధిగా మరింత బలంగా కొనసాగించడమే తన లక్ష్యమని డాక్టర్ సూరంజన్ స్పష్టం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పేదల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల, ఆరోగ్యం- పరిశుభ్రత-విద్య వంటి రంగాల్లో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. సేవా భావంతో ముందుకు వచ్చిన డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్‌లో చేరడం ద్వారా జమ్మికుంట ప్రజలకు మరింత బలమైన గొంతు లభిస్తుందని, ఇది ప్రజలకు మంచి సందేశాన్ని ఇస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతర సక్సెస్ చేద్దాం

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్ మరియు ఆర్టీసీ సంయుక్తం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్, విజయ భాను పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..
ఎప్పటికప్పుడు మేడారం తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని,
మేడారంకు వెళ్లే మార్గంలో బస్ నిలిపి వేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయద్దని,
గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దు, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి.ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డుపై నిలిచిన పోయిన బస్ ను తక్షణమే మరమ్మత్తు చేసే విధంగా టెక్నీషియన్లను అందుబాటులో వుండే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని, బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని, బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ అగకుండా మేడారం బస్టాండ్ లో మాత్రమే బస్ ఆగుతుందని, కావున భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమ తెచ్చుకోవాలని బస్టాండ్ లో అధికారులు విస్తృతం ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు వివరించగా, హన్మకొండ బాల సముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని. అదే విధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవసింది గా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు.
ఈ సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ న్నర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్. యం లు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత ఇతర పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిట్ లో.. థర్మల్ సైన్సెస్ సస్టైనబుల్ ఎనర్జీ పై అంతర్జాతీయ సదస్సు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్లో థర్మల్ సైన్సెస్ అండ్ సస్టైనబుల్ ఎనర్జీపై అంతర్జాతీయ సదస్సు (ఐ సి టి ఎస్ ఈ 2026) ను 2026 జనవరి 23-24 తేదీల్లో విజయవంతంగా నిర్వహించారు. నిట్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో దేశ, విదేశాల నుంచి 220 మందికి పైగా ప్రతినిధులు---విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలు మరియు పరిశ్రమల నుంచి పాల్గొన్నారు. ఈ సదస్సును నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శక్తి భద్రత, పర్యావరణ సుస్థిరత సాధనలో పరిశోధన, ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రారంభ సమావేశంలో జీటీఆర్ డీఆర్డీఓ డైరెక్టర్ డా. ఎస్.వి. రమణమూర్తి, స్పెయిన్కు చెందిన సీడీఐఎఫ్-యూపీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ అలెక్సాండ్రే ప్రెసాస్ బాట్లో ముఖ్య అతిథులుగా పాల్గొని, సస్టైనబుల్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఆధునిక సాంకేతికతలు, డయాగ్నస్టిక్స్, అంతర్జాతీయ సహకారం అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో డీన్ (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్) ప్రొఫెసర్ శిరీష్ హరి సోనావనే. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై. రవి కుమార్, సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ జి. అంబా ప్రసాద్ రావు, ప్రొఫెసర్ పులి రవి కుమార్, అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీలు ప్రొఫెసర్ డి. జయ కృష్ణ, ప్రొఫెసర్ అనంత్ కుమార్ రాయ్. ప్రొఫెసర్ సత్యానంద్ అబ్రహాం పాల్గొన్నారు.ఈ అంతర్జాతీయ సదస్సులో 210 సమీక్షించబడిన పరిశోధనా పత్రాలు ప్రదర్శించబడ్డాయి. పునరుత్పాదక శక్తి. ఫ్లూయిడ్ మెకానిక్స్, టర్బోమషినరీ, హీట్ ట్రాన్స్ఫర్, సుస్థిర ఇంజినీరింగ్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య పరస్పర చర్చకు ఈ సదస్సు వేదికగా నిలిచింది.శక్తి భద్రత, పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ మార్పు వంటి కీలక అంశాలపై అవగాహన పెంపొందించిన ఐ సి టి ఎస్ ఈ 2026, సుస్థిర భవిష్యత్తు దిశగా పరిశోధన, సాంకేతికతల ప్రాముఖ్యతను మరింత బలపరిచింది. ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించబడటం ద్వారా నిట్ వరంగల్ పరిశోధనలో ప్రతిభను ప్రోత్సహిస్తూ, సమాజ అభివృద్ధికి సుస్థిర శక్తి పరిష్కారాలను అందించాలనే తన నిబద్ధతను మరోసారి నిరూపించింది.

# కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ.. ఛార్జిషీట్ దాఖలు

నెల్లూరు: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో విచారణను సిట్ ముగించింది. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సిట్ విచారణ సాగింది. బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ కీలక సూత్రధారులుగా గుర్తించారు. ఏపీతోపాటు 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఉన్నట్లు సిట్ వెల్లడించింది. ఛార్జిషీట్‌లో 24 మందిని నిందితులుగా సిట్ పేర్కొంది. మరో 12 మంది హస్తం ఉన్నట్లు కోర్టుకు అధికారులు తెలిపారు. తొలుత కల్తీ నెయ్యి కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు భావించాయి. విచారణలో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతోపాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీ, ఎఫ్ఎస్ఎస్?ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్?.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు.

# నల్లపోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
కోఠి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్క్ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో చండీ హోమం నిర్వహించారు. హోమం అనంతరం దేవాలయ కమిటీ, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రామేశ్వర్, నరేష్, విజయ్, పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

# Ghmc ఎన్నికల్లో బర్కత్ పుర డివిజన్ బీజేపీ నుంచి సూర్యప్రకాష్ సింగ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం బర్కత్ పుర డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఎ. సూర్యప్రకాష్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం బర్కత్ పుర లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి లోని బస్తీలు, కాలనీలతో పాటు అనేక ప్రాంతాల్లో బీజేపీని బలపర్చేందుకు గత 15 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం తనను కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దింపేందుకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. బర్కత్ పుర డివిజన్ ప్రజల ఆశీస్సులతో తాను పోటీ చేసి ఘన విజయం సాధిస్తానని ఎ. సూర్యప్రకాష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ సేఫ్టీ ప్రికాషన్స్ పై అవగాహన కార్యక్రమం





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
హనుమకొండ జిల్లా కాజీపేట కాజీపేటలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్ లో పనిచేస్తున్న రైల్వే కార్మికులకు కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న, కాజీపేట లా అండ్ ఆర్డర్ సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ సేఫ్టీ ప్రికాషన్స్ సిగ్నల్ క్రాసింగ్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టు వీలర్ ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యపానం తాగరాదని టూవీలర్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాలకు గురి కావద్దని కుటుంబంలో పెద్దవాడు సంపాదించే పెద్దలు మంచిగుంటేనే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని పిల్లలకు వాహనం ఇచ్చినప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి ఉంటేనే వాహనం ఇవ్వాలని తల్లిదండ్రులు తమ పిల్లలను అనుక్షణం గమనిస్తూ ఉండాలని చెడు మార్గంలో పోనీయకుండా చూసుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయరాదని సిఐ గారు రైల్వే కార్మికులకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 63 డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ -సయ్యద్ రజాలితోపాటు లాన్ ఆర్డర్ సిఐ సుధాకర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ వెంకన్న, కాజీపేట ఎస్సై నవీన్,ఈ ఎల్ ఎస్ అధికారులు కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

» జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 23**
ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని
ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసాలు



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 23**

సరస్వతీ అమ్మవారు కొలువై ఉన్న స్థానిక కరీంనగర్ లోని శిశు మందిర్ హై స్కూల్ లో సరస్వతీ మాత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.శంకర్ ఆర్యన్, రామస్వామిజి గార్లచే సరస్వతీ మాత పూజ,యజ్ఞం, చిన్నారులకు వేద మంత్రాల సాక్షిగా సుమారు 100 మందికి పైగా అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమం అనంతరం బాసర అమ్మవారి కుంకుమ ప్రసాదంగా ఇవ్వడం జరిగింది. చిన్నారులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరిని అలరింపచేశాయి.పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి సరస్వతీ మాత యొక్క విశిష్టతను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, సలహా సమితి సభ్యులు తణుకు మహేష్ మరియు ఇతర కమిటీ సభ్యులు,ఆచార్య బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నేడు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపాల్ డి.కల్పన ఆదేశానుసారం కళాశాలలో మెగా పేరెంట్స్ లెక్చరర్స్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఎం.రాజేందర్ అధ్యక్షతన కళాశాలలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థుల సంబంధించిన అన్ని విషయాలను చర్చించారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభతో వివిధ రంగాలలో రాణించిన వారిని సన్మానించారు. ప్రతిభను సాధించి వివిధ రంగాలలో స్థిరపడిన విద్యార్థులు వారి ఆలోచనలను వారు ఉన్నత స్థానానికి ఎదిగిన క్రమాన్ని పూర్తిస్థాయిలో వారు తల్లిదండ్రులకు లెక్చరర్స్ కి వివరించారు. ఒకప్పుడు వాళ్లకి కళాశాలలో విద్యను అందించిన మధ్య అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లల గూర్చి వివిధ అంశాలను చర్చించడం ద్వారా అనేక విషయాల పట్ల అవగాహన ఏర్పడింది. పిల్లలు ఇంటి దగ్గర క్రమశిక్షణతో ఉండే విధంగా పరీక్షల సమయం ముందు కచ్చితంగా చదువుకునే విధంగా చూడాలని అధ్యాపకులు కోరారు. విద్యార్థులకి వార్షిక పరీక్షల వరకు వాళ్ళకి మంచి పోషకాహారం అందిస్తూ వారిని క్రమం తప్పకుండా చదివించే విధంగా సెల్ఫోన్లకు దూరంగా ఉంచే విధంగా వాళ్ళ ఆరోగ్యాన్ని మంచిగా చూసే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని వారికి ఇంటి వద్ద అన్ని వసతులు కల్పించాలని, తద్వారా వారిని పరీక్షలకు సన్నద్ధమయ్యేటట్లు చూసి ఉత్తీర్ణతా శాతం పెంచే విధంగా తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని అధ్యాపకులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 27:**
రామగుండం ప్రాజెక్టు అల్లూరి సెక్టర్ ఇందిరానగర్ టు అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా



– పల్లికొండ పూజ రాజేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థి పల్లికొండ పూజ రాజేష్ కోరారు. కార్పొరేషన్ ఎన్నికలలో ప్రాతినిధ్యం వహిస్తున్నానని, సామాన్య కుటుంబం నుంచి ప్రజా సేవే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా వస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహనతో రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, లైటింగ్ వ్యవస్థ, రైతంగానికి సాగునీరు, నిస్సహాయులకు సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్విరామంగా అలుపెరుగని ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మీలో ఒక్కడిగా మీ కుటుంబ సభ్యుడిగా మీ ముందుకు ప్రజాసేవకై వస్తున్నానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, తలవంచి సమస్య వింటా తలుత్తుకునేలా అభివృద్ధి చేస్తా అన్నారు. ఇప్పటివరకు నా శాయ శక్తుల ప్రజా సమస్యల పట్ల అనునిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నానని, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, 29వ డివిజన్ ప్రజల ఆశీర్వాదం ఆశీస్సులు తనపై ఉండాలని, తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను వారు కోరారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు







– జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
– మిని మేడారంగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ
– ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
– ఖని జాతర స్థలం పరిశీలన

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి, మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి కమాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. 5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని, 2వ మేదారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ స్కూల్ ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జిఎం లలిత్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం.. డ్రైవర్ల సంక్షేమాన్ని పర్యవేక్షించడానికి అవగాహన సదస్సు

**– హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట లారీ అసోసియేషన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని మోటర్ వెహికల్? ఇన్?స్పెక్టర్? కంచి వేణు అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు ప్రమాదాల నివారణ మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులను వివరించే పోస్టర్లు ఏర్పాటు డ్రైవర్ ఒక వ్యక్తిగత అనుభవం కాకుండా సామాజిక బాధ్యతగా వాహనం నడిపే వారందరూగా గుర్తించబడాలి. రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడమే రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం. అందుచేత వాహనాదారులు యాజమాన్యంలో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం మరియు సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని తెలియజేశారు. వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్లే వాహన డ్రైవరు ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించకండి. కదులుతున్న వానని ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి. ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలి. క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం. తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరం. రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లకే కాదు కుండా పాదాచారుల కూడా వర్తింపచేస్తాయి. పాదాచార్యులు రోడ్డుకు ఇరువైపులా చూసి వాహనము రానప్పుడు జీబ్రా లైన్లో వద్దనే రోడ్డును దాటాలి. నిర్ధారిత స్థలంలో మాత్రమే వాహనాన్ని పార్కింగ్ చెయ్యాలి.మార్గం రాత్రి వేళలో వాహనాన్ని నిలిపించినప్పుడు పార్కింగ్ లేటు తప్పనిసరిగా వెయ్యాలి. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ డ్రైవర్లు మరియు క్లీనర్లు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# వెల్దుర్తిపరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య.



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 23**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్టార్స్ అండ్ గైడ్స్ చాలా ముఖ్యమైనదని పాఠశాలప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు ఈ సందర్భంగాఆయనమాట్లాతూ విద్యార్థి విద్యార్థుల దశలో స్కాట్స్ అండ్ గైడ్స్ చాలా ముఖ్యమైనది. వారు తెలియజేశారు స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నాయకత్వం, సామాజిక సేవ, సాహసోపేత కార్యకలాపాలు, వ్యక్తిత్వ వికాసం కోసం అవకాశాలు కల్పిస్తుంది. స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవచ్చు, బృంద సహకారం నేర్చుకోవచ్చు, సమాజానికి సేవ చేయడానికి ప్రేరణ పొందవచ్చుననివారు తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు ఎంతో క్రమశిక్షణలో ఉంటూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్య సారాంశాన్ని విని విద్యార్థులు ఆటపాటలలో శ్రద్ధ చూపి వారి భవిష్యత్తులో మునుముందుకు వెళ్లాలని పాఠశాలకే కాకుండా తల్లిదండ్రులకు చదువులు నేర్పినటువంటిగురువు లకు మంచి పేరు ప్రశిష్టలు తీసుకురావాలని తాము కోరుకుంటున్నామని నేటి పౌరులే రేపటి భావితరాల భారతీయ భవిష్యత్తును కాపాడే పౌరులుగా నిలబడే నిలకడ ఉండే విధంగానే విద్యార్థిని విద్యార్థులు ఉండాలని సమాజంలో జరుగుతున్నటువంటి అరాచనేకటమైనటువంటి సంఘటనలను ఎదుర్కొని దిశలో కూడా విద్యార్థి విద్యార్థులు ఉండాలని వారు తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు నిత్యం హాజరు అయ్యి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్య సారాంశాన్ని ఇంటి వద్దకు వెళ్లి చదువుకొని ప్రయత్నంలోనే ఉండాలని విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు కూడా వారికి సహకరించాలి వారికి లేనిపోని పనులు చెప్పి వారు చదువుకున్నటువంటి చదువుపై అశ్రద్ధ చూపవద్దని విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మా కు ఎంతో సహకారం ఉన్నదని మీయొక్క పిల్లలు చదువుకున్నటువంటి సమయాలలో ఎటువంటి పనులు చెప్పకుండా చదువుపై శ్రద్ధ చూపాలని వారికి నచ్చజెప్పి వారికి చెప్పితేనే భవిష్యత్తు జీవిత కాలంలో చదువుకున్నటువంటి చదువులకు తగిన పదవుల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండవచ్చునని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదర్శ్ నరసింహారెడ్డి, ఖదీర్,అర్చన,అమూల్య, విజయ్ మోహన్, శైలజ, శ్రీనివాస్ రావు, నవనీత, రాధిక,సునీత, వాణి శ్రీ, పద్మజ,రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు

# హయ్యర్ పింఛన్ కోసం నిరసన



**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్ (రామగుండం), జనవరి 23:**
ఈపీఎస్–95 జాతీయ ఆందోళన కమిటీ భారత ప్రభుత్వం కనీస ఉద్యోగుల పెన్షన్ పథకం పెన్షన్ ను నెలకు రూ. 1,000 నుండి రూ. 7,500కి పెంచాలని, పూర్తి వైద్య కవరేజీతో పాటు, పెన్షనర్లు ఈ డిమాండ్? చేస్తు నిరసన తెలిపారు. అందరూ ఎన్టీపీసీ సంస్థలో కలిసి పనిచేస్తారు కానీ, కొందరికి హయ్యర్ పెన్షన్ వస్తుంది. ఇంకా కొందరికీ రూ. 1000 నుంచి రూ. 4000 వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నారు. బుధవారం కరీంనగర్ పిఎఫ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఆర్పీఎఫ్సీ కమిషనర్కు మెమోరాండం సమర్పించినట్లు వివరించారు. ఆర్పీఎఫ్సీ కమిషనర్ ఈ డిమాండ్స్ కేంద్ర ప్రభుత్వానికి బడ్జెట్ లోగా పంపించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రం బడ్జెట్ లో ఈ సమస్య ను 80 లక్షల పీఎఫ్ పెన్షనర్లకు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మినిమం పెన్షన్స్ పెంపుకై హైయర్ పెన్షన్ వచ్చినవారు కూడా ఈ మహా ధర్నా లో పాల్గొని సంఘీభావం తెలిపారు. హైదరాబాద్ లో ఉన్నవారు ఇదే రోజు బర్కత్ పుర హైదరాబాద్ ఆర్పీఎఫ్సీ వద్ద మహా ధర్నాలో తప్పని పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో రేవా అధ్యక్షులు ఆకుల రాంకిషన్, ప్రతినిధులు తిరుమల సురేందర్, చెప్యాల శ్రీపతి రావు, హర్కర గోపాల్ రెడ్డి, కొమ్ము గోపాల్, జే.కొమురయ్య, ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘన నివాళులు.



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 23**
స్వతంత్ర సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీంనగర్ లోని సుభాష్ నగర్ లోని నేతాజీ విగ్రహం వద్ద ఎర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమరంలో అగ్రగన్యుడిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జైహింద్ అనే నినాదాన్ని ఎత్తుకొని దేశవ్యాప్తంగా యువతలో ఒక చైతన్యం తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఆజాద్ హిందూ ఫౌజ్? అనే భారతీయ సైన్యం అనే వ్యవస్థను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం యొక్క విశిష్టతను వివరిస్తూ దేశంలో ఉన్న బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారతదేశం స్వతంత్రం కోసం పోరాడిన మహా నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. దేశ యువత సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకోని దేశ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంక్కం శివరణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, గాలిపల్లి రత్నాకర్ చారి, జంగ అపర్ణ, గుంజపడుగు పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ అంధుల పాఠశాలలో ఘనంగా సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట .



**భారతీయ వెలుగు కరీంనగర్ ఇంజనీర్ 23**
కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో వసంత పంచమి పునస్కరించుకొని భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో విగ్రహ దాత అక్కినపల్లి నాగరాజు శివజ్యోతిల సౌజన్యంతో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులచే వేదమంత్రాలతో గణపతి పూజ, సరస్వతీ మాతకు విగ్రహ అభిషేకము, సరస్వతి హోమము, అనంతరం సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది తదుపరి విద్యార్థులకు తీర్థ ప్రసాద అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ , రమేష్ , సరళ మరియు భరోసా స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాడిశెట్టి వేణుగోపాల్, కేశెట్టి లక్ష్మణ్ జయశ్రీ, మల్యాల వేణుగోపాల్, శేఖర్, శ్రావణ్, దివ్య, రాజు, గీత, విద్యాసాగర్, గంప మధుకర్, శ్రీనివాస్, పురుషోత్తం, రాధిక, పాత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు ?

# ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్

- శాత్రాజ్ రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా బోస్ జయంతి వేడుకలు
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
భారతదేశ స్వాతంత్రం కోసం ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుండి భారత్ కు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో విదేశాల్లో ఉన్న భారతీయులతో కలిసి ఆజాద్ హింద్ ఫౌజ్ ను పునఃసంఘటితం చేసి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్మీ ని ఏర్పాటు చేసి స్వాతంత్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి బోస్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుభాష్ యూత్ అధ్యక్షులు వికుర్తి సాయి ,మాజీ పాక్స్ చేర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ అయుత వెంకటేష్, కిషన్ రెడ్డి మధు,బండ మహేందర్ వీరేందర్, భూపేందర్ రెడ్డి, దాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేతాజీ విగ్రహానికి పూలమాల వేసిన ప్రభుత్వ విప్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు..జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, గూడూరి మధు, నాగుల విష్ణు ప్రసాద్, గుర్రం తిరుపతి, తోటరాజు, సయ్యద్ సాబీర్ తదితరులున్నారు.

# 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్

**- ప్రజల గొంతుక నుంచి ప్రజల పాలన వరకు -- పంతాటి రవీందర్**
**- నిస్వార్థ సేవే నా రాజకీయం**



**భారతీయ వెలుగు ప్రతినిధి**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీ 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పంతాటి రవీందర్ ఎన్నికల బరిలో నిలవడరౌ రాజకీయాల్లో ఒక సాధారణ పోటీ కాదు -- ఇది ప్రజల తరపున జరుగుతున్న పోరాటంగా మారింది. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించిన వ్యక్తి ఇప్పుడు సమస్యలకు పరిష్కారం చూపే నాయకుడిగా ముందుకు రావడం వార్డు ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని నింపుతోంది. సీనియర్ జర్నలిస్టుగా సంవత్సరాల పాటు పాలకులను ప్రశ్నించిన పంతాటి రవీందరౌ ఎప్పుడూ అధికారానికి దగ్గరగా కాకుండా ప్రజలకు దగ్గరగా నిలిచారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల సమస్యలపై రాజీ పడని ధైర్యం ఆయన రాజకీయానికి పునాది. పదవుల కోసం కాదు -- ప్రజల కోసం రాజకీయంలోకి వచ్చాను అని ఆయన గట్టిగా చెబుతున్నారు.
ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ -- "ఇది ఎన్నిక కాదౌ ఇది 7వ వార్డు భవిష్యత్తుపై తీసుకునే నిర్ణయం. మీ ఓటుతో నాకు అధికారం కాదు -- మీ సేవ చేసే బాధ్యత ఇవ్వండి" అని ప్రజలను కోరారు.
తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి మౌలిక సమస్యలపై సంవత్సరాలుగా జరుగుతున్న నిర్లక్ష్యానికి తాను పూర్తిగా ముగింపు పలుకుతానని స్పష్టం చేశారు.
ఫైళ్లలోనే మగ్గిపోయే అభివృద్ధి కాదు -- గడ్డమీద కనిపించే అభివృద్ధి తన లక్ష్యమన్నారు.
అవినీతి లేని పాలన, భయంలేని పోరాటం, రాజీ లేని అభివృద్ధి తన రాజకీయ విధానమని ప్రకటించారు. అవసరమైతే అధికారులను నిలదీసి, ప్రజల హక్కులు సాధించేందుకు పోరాడతానని స్పష్టం చేశారు.
"24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ కావాలి అంటే -- అది నేనే" అని ధీమా వ్యక్తం చేశారు.
పార్టీలకు అతీతంగా 7వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, స్వార్థ రాజకీయాలు, కుటిల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. మహిళలు, యువత, వృద్ధులు, నిరుపేదలు -- అందరికీ అండగా నిలిచే నాయకత్వమే నా లక్ష్యం అని చెప్పారు.
"మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి. మీ అన్నగా, తమ్ముడిగా మీ కష్టాల్లో తోడుగా నిలుస్తాను. గెలిచిన తర్వాత కాదు -- ఇప్పటి నుంచే మీ మధ్యనే ఉంటాను" అని పంతాటి రవీందర్ భావోద్వేగంగా అన్నారు.
ప్రజల నమ్మకమే తన శక్తి అని, ప్రజల ఆశీర్వాదమే తన విజయమని స్పష్టం చేస్తూ --
7వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే పోరాటానికి ప్రజలు తనకు అండగా నిలవాలని కోరారు.

-- మీ శ్రేయోభిలాషి
పంతాటి రవీందర్
సదా మీ సేవలో

# హనుమాన్ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్స్ లను తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన

- వెల్దుర్తి గ్రామ ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 23**
మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలోని హనుమాన్ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతారని ఉద్దేశంతోనే వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ తన సొంత నిధులతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తొలి దశలోనే తూప్రాన్ నుండి వెల్దుర్తి మీదుగా కుక్కునూరు అల్లిపూర్ గ్రామాల మీదుగా
నర్సాపూర్ వరకు రెండు వరసల రహదారిని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కృషి వలన రెండు వరసల రహదారిని నిర్మించడం జరిగిందని తూప్రాన్ నుండి వెల్దుర్తి మీదగా నర్సాపూర్ వరకు రెండువరుసల రహదారి ఉండడంతో వాహనదారులు వేగంతో వాహనాలు నడపడం వలన తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని వెల్దుర్తి హనుమాన్ చౌరస్తా వద్ద నాలుగు దిక్కుల కు రహదారులు ఉండడంతో చౌరస్తా వద్ద స్పీడు బ్రేకలు లేకపోవడంతో తరచూ గా వాహనాదారులకు ప్రమాదాలు సంభవించి నా సంఘటనను ఎన్నో ఉన్నాయని అలాంటి ప్రమాదాలు జరగకుండా హనుమాన్ చౌరస్తా వద్ద తన సొంత నిధులు సుమారుగా 15000 వరకు ఖర్చుపెట్టి నిర్మించడం జరుగుతుందని తెలిపారు తూప్రాన్నుండి వెల్దుర్తికి వచ్చే వాహనదారులు హనుమాన్ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లను చూసి వాహనాలను నడపాలని గతంలో అక్కడ స్పీడులేవని వాహనాన్ని వేగంగా నడపకండి హనుమాన్ చౌరస్తా వద్దకు రాగానే వాహనాన్ని నెమ్మదిగా నడుపుకుంటూ వెళ్లాలని ఆయన వాహనదారులకు సూచించారు

# 32వ డివిజన్ అభిమానాన్ని పొందుతున్న ఎండీ జావిద్

**- ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్ గా పోటీ**
**- కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న..: ఎండీ జావిద్**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ లో అభిమానాన్ని పొందుతున్నాడు ఎండీ జావిద్. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే బరిలో ఉంటానని, టికెట్ ఇవ్వకున్నా తన ప్రజల ఆశీర్వాదంతో పోటీలో కొనసాగుతానని జావిద్ తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 32వ డివిజన్ నుండి బరిలోకి దిగుతున్నట్లు జావిద్ తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన మాటిచ్చారు.

# ఎన్టీపీసీలో అరైవ్--అలైవ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 23:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ టౌన్?షిప్ ఆవరణలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి ఉత్తర్వులతో, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్--అలైవ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటి దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, ఎన్టీపీసీ అధికారులు కలిసి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అరైవ్--అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. పోలీసులు ఎంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే





ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. మనం నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంత మాట్లాడుతూ.. తమ సంస్థలో పని చేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్ సేఫ్టీ పాటించేలా చర్యలు తీసుకుంటామని, వాటిని ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని తెలిపారు. ఇది బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ "నేను తప్పు చేయను, ఎదుటివారిని తప్పు చేయనివ్వను అనే భావనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ప్రతి కుటుంబంలో ఒక్కరి ప్రాణం ఎంత విలువైనదో గుర్తించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి దేశం,రాష్ట్ర అభివృద్ధికి ఏదో ఒక రూపంలో సహకరిస్తాడని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీలు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణాల రక్షణ లక్ష్యంగా ప్రారంభించిన అరైవ్--అలైవ్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణం, కాలనీ వరకు ప్రజల్లో అవగాహన కల్పించేలా కొనసాగుతుందని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన,కుటుంబాలపై పడుతున్న ప్రభావం గురించి ప్రజలకు వివరించి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సి హెచ్ శ్రీనివాస్, రామగుండం సర్కిల్ సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్?ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్?ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్?ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ మాకు పట్టలేదు: ఆది శ్రీనివాస్

హైదరాబాద్: భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) తీరు చూస్తుంటే చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. తన క్యారెక్టర్‌ను బ్యాడ్ చేస్తున్నారని కేటీఆర్ అంటున్నారని.. కుటుంబ సెంటిమెంట్‌ను పండించడానికి నానా పాట్లు పడుతున్నారని మండిపడ్డారు. మిగతా వాళ్లకు కుటుంబాలు లేవా అని ప్రశ్నించారు. గతంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి రేవంత్ రెడ్డిని ఎత్తుకుపోయారని గుర్తుచేశారు.

"డ్రోన్ కేసులో రేవంత్‌రెడ్డిని 14 రోజుల పాటు జైలు బ్యారెక్‌లో పెట్టి వికృతానందం పొందారు. కనీసం బిడ్డ ఎంగేజ్‌మెంట్‌కు కూడా వెళ్లకుండా కోర్టుల్లో అడ్డుకున్నారు. వాళ్లవి కుటుంబాలు కావా? వాళ్లకు కన్నీళ్లు రాలేదా? అప్పుడు ఎందుకు మాట్లాడలేదు? మీ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మీ సొంత చెల్లి కవిత చెబుతున్నారు. వాటికి సమాధానం చెప్పాలి. మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని నీకు ఏ మంత్రి చెప్పారు? ఏ ఎమ్మెల్యే చెప్పారు. ఆధారాలు చూపించు. ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ మాకు పట్టలేదు. మాది కాంగ్రెస్ కుటుంబం.. కలిసి మెలిసి ఉన్నాం" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# రూ.కోట్లలో అక్రమాస్తులు.. జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌పై ఏసీబీ కేసు

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కందడి మధుసూదన్‌రెడ్డికి ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆయనకు చెందిన ఆస్తుల వివరాలను ఏసీబీ అధికారులు వెల్లడించారు. మధుసూదన్ రెడ్డి నివాసంతో పాటు బంధువులు, స్నేహితులు, బినామీలకు చెందిన ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. సోదాల్లో దాదాపు రూ.7.83 కోట్ల విలువైన డాక్యుమెంట్లు, ఆస్తులు లభ్యమైనట్లు వెల్లడించారు. మార్కెట్ విలువ డాక్యుమెంట్ విలువ కంటే చాలా రెట్లు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్, ఓపెన్ ప్లాట్లు, 27 ఎకరాల వ్యవసాయ భూమి, ఎకరం వాణిజ్య భూమి, స్విమ్మింగ్ పూల్‌తో కూడిన ఫామ్‌హౌస్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రూ.9 లక్షల నగదు, 1.2 కిలోల బంగారం ఆభరణాలు, ఇన్నోవా ఫార్చ్యూనర్, వోల్వో, వోక్స్‌వ్యాగన్ టైగన్ +ు ప్లస్ కార్లు ఉన్నట్లు వెల్లడించారు. ఏఆర్‌కే స్పిరిట్స్ పేరుతో లిక్కర్ వ్యాపారంలో దాదాపు రూ.80 లక్షలు పెట్టుబడి పెట్టారని తేల్చారు. అతని భార్య, పిల్లల పేర్లతో రెండు షెల్ కంపెనీలను స్థాపించినట్లు ఏసీబీ గుర్తించింది. అదనపు ఆస్తుల ధ్రువీకరణ, తదుపరి విచారణ కొనసాగుతోందన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు కానీ, వాట్సప్– 9440446106 ద్వారా

# ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్నారు

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ధన,మాన,ప్రాణాల రక్షణ కోసం తెలంగాణ పోలీస్ శాఖ అధికారులు అహొరాత్రులు విధులు నిర్వహిస్తూ, అవసరమైతే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్నార ని వై. గోపిరెడ్డి, లిరాష్ట్ర అధ్యక్షులు,అన్నారు తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం.అన్నారు చట్టబద్ధ సంస్థ అయిన తెలంగాణ పోలీస్ శాఖపై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమైనవి, నిరాధారమైనవి, దురుద్దేశపూరితమైనవి, చట్ట విరుద్ధమైనవిగా తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం ఖండిస్తుంది. ఈ వ్యాఖ్యలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడానికే చేయబడినవిగా భావిస్తున్నామ ని అన్నారు కేసుల దర్యాప్తు సందర్భంలో సాక్ష్యధారాలను సేకరించడానికి, సేకరించినవాటిని పునఃసమీక్షించుకోవడానికి, అవసరమైతే ఎవరినైనా, ఎప్పుడైనా విచారణకు పిలిచే సంపూర్ణ చట్టబద్ధ అధికారం దర్యాప్తు అధికారికి ఉంటుంది. పోలీస్ అధికారులు దీచీూ, దీచీా, దీూా వంటి చట్టాల పరిధిలో, రాజకీయాలకతీతంగా విధులు నిర్వహిస్తారు. ఏ కేసులోనైనా నిజానిజాలను తుది నిర్ణయం చేసే అధికారం పూర్తిగా న్యాయస్థానాలకే ఉంటుంద ని తెలిపారు దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో విచారణాధికారులపై నిరాధారమైన, బాధ్యతారాహిత్యమైన మరియు అవమానకర వ్యాఖ్యలు చేయడం న్యాయ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నంగా, దర్యాప్తు అధికారులపై బెదిరింపులతో కూడిన దాడిగా పరిగణించబడుతుంది. ఈ తరహా వ్యాఖ్యలు చట్ట విరుద్ధమైనవే కాక శిక్షర్హ నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టంగా తెలియజేస్తున్నామ ని

తెలంగాణ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ చట్టబద్ధంగానే వ్యవహరిస్తుంది. పోలీస్ అధికారులకు ఎవరిపట్ల వ్యక్తిగత ద్వేషాలు, ప్రతీకార భావనలు లేవు. రాజకీయ స్వప్రయోజనాల కోసం పోలీస్ శాఖ ప్రతిష్ఠను భంగపరచే విధంగా అసత్య, నిరాధార ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితమైనదిగా, అంగీకరించలేనిదిగా తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం స్పష్టం చేస్తోంద ని పేర్కొన్నారు అందువల్ల, మాజీ మంత్రి హరీష్ రావు తక్షణమే సీనియర్ పోలీస్ అధికారులపై చేసిన వ్యాఖ్యలను భేషరతుగా ఉపసంహరించుకొని, తెలంగాణ పోలీస్ శాఖకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా మని లేనియెడల, పోలీస్ శాఖ ప్రతిష్ఠకు కలిగిన నష్టం, న్యాయ ప్రక్రియకు కలిగిన అంతరాయం దృష్ట్యా, ఆయనపై వర్తించే అన్ని చట్టపరమైన చర్యలు (సివిల్ మరియు క్రిమినల్) చేపట్టబడతాయని తెలిపారు

# శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు: ప్రభుత్వ భవనంలో సేవలు ప్రారంభం



రంగారెడ్డి జనవరి 23 భారతీయ వెలుగు

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా, శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన ప్రాంగణానికి మార్చడం జరిగింది. శంషాబాద్‌లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లిలో ఏర్పాటు చేసిన ఈ నూతన కార్యాలయాన్ని ఈరోజు రాజేంద్రనగర్ నియోజకవర్గ లిలిఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి లిలిశంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ గారితోలి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మరియు ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి, రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు...

# ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ జనవరి 23 భారతీయ వెలుగు

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరాలు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఈనెల 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా 'అరైవ్ అలైవ్ణ అవగాహన కార్యక్రమాలు

**నిజామాబాద్ లో జరిగిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో శుక్రవారంనాడు పాల్గొన్న డిజిపి బి.శివధర్ రెడ్డి**

హైదరాబాద్: జనవరి 23: భారతీయ వెలుగు

'అరైవ్ అలైవ్ణ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జనవరి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు ఈ నెల 13న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు సెలవు రోజులు మినహాయించి దాదాపు పది రోజుల పాటు కొనసాగనున్నాయి ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈనెల 20వ తేదీన నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం నాడు నిజామాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య 3,836కు చేరింది.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ఈ రోడ్ సేఫ్టీ అవగాహన ప్రచారాన్ని అమలు చేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతను సామూహిక ఉద్యమంగా మార్చడమే ప్రధాన ఉద్దేశంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ప్రతి పౌరుడిలో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడం, ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు ప్రవర్తనను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని బలోపేతం చేయడం ఈ ప్రచార




కార్యక్రమం ప్రధాన లక్ష్యలు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తూ సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థ ప్రతినిధుల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కొనసాగుతోంది. తెలంగాణను దేశానికి ఆదర్శ రోడ్డు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. హెల్మెట్ వినియోగం , సీటుబెల్ట్ ధరించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం నివారణ, మద్యం సేవించి డ్రైవింగ్‌పై కఠిన చర్యలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటో ఓవర్‌లోడింగ్, మీటర్--యూనిఫాం నిబంధనల అమలు, హైబీమ్ లైట్ల దుర్వినియోగం చేయకపోవడం, ఎడమవైపు నుంచి ఓవర్‌టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల నిర్మూలన వంటి ప్రాధాన్యత అంశాలను ఆయా కార్యక్రమాల్లో వివరిస్తున్నారు.

జిల్లా స్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. డివిజన్ స్థాయిలో ఎస్డీపీఓలు, మండల స్థాయిలో సీఐలు, ఎస్సైలు, గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్‌సీసీ ప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు తదితరులను ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తున్నారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్, విద్యార్థులు--యువత అవగాహన, గ్రామీణ రోడ్డు భద్రత, మహిళలు--కుటుంబ భద్రత, మద్యం సేవించి వాహనం నడపేవారిపై జీరో టాలరెన్స్, కార్పొరేట్--రవాణా రంగ సహకారం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

గ్రామ సభలు, విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్ సేవలు, మాల్స్, మార్కెట్లు, రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మత సంస్థలు, స్వయం సహాయక సంఘాలతో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి, తెలంగాణను రోడ్డు భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**హ్యాండ్ బుక్ క్షణ్ణంగా చదవాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్వో, ఏఆర్‌ఓలకు శిక్షణ**

కరీంనగర్ జనవరి 23 భారతీయ వెలుగు



పొరపాట్లకు తావివ్వకుండా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని కరీంనగర్ నగరపాలిక, హుజురాబాద్, చొప్పదండి , జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీఓటీ, ఆర్వో, ఏఆర్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు హ్యాండ్ బుక్ ను క్షణ్ణంగా చదవి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకమన్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పరిశీలిస్తూ.. ఏ ఆర్‌ఓలు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ క్రాస్ చెక్ చేసుకుంటూ సమస్యలు తలెత్తకుండా ముందు చూపుతో వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల స్వీకరణ , స్క్రూటీని చేసే విధానం వివరించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలవేళ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.

ఆర్వోలు, ఏఆర్‌ఓలు తమ విధులను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఓటరు దినోత్సవం

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

జలమండలిలో జాతీయ ఓటరు దినోత్సవాన్నిజరుపుకొన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలో ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ బోర్డులోని ఉన్నతాధికారులు, ఉద్యోగులతో.. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడికి లొంగకుండా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యమన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, అర్హత కలిగిన



వారందరూ ఓటు హక్కు పొంది దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎంలు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
శనివారం జనవరి 24, 2026

# పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి -

**టి.జి.ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి పట్టణం లోమహాత్మా జ్యోతి బాపూలే బిసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం, డైనింగ్ హాల్ శంకుస్థాపన లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య**

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు.

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవు తుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని



సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షంచారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్‌లి తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చున్నారు. కష్టపడి చదివి



ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్‌తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూత నివ్వాలని సూచించారు.

అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్‌సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అనేక చోట్ల ఇసుక రీచ్లు

- **అధికారులే సహకరిస్తున్నారెమో అంటున్న ప్రజలు**
- **ఇసుక దందా గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్న ముఠా**
- **భారీ స్థాయిలో తెలంగాణ ఆదాయానికి గండి...!**
- **ఎవరో.... ఎప్పుడు... తరలిస్తారో కనిపించని వైనం**
- **ఆశావ్యక్త భావోద్వేగంలో అర్థం కాని పరిస్థితి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో అక్రమార్కులు అనేక చోట్ల ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నా సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడ



నిర్ణయించిన ప్రతిష్టాత్మకానికి పారోత్మకరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అందజేయాలన్న ఇసుకను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రానికి అధికారుల కళ్ళు కప్పి దిగ్విజయంగా భారీ వాహనాలతో ఇసుకను తరలిస్తున్న వైనం దమ్మపేట మండలంలో స్పష్టంగానే ప్రత్యక్షమవుతుంది,తెలంగాణ రాష్ట్రంలో దమ్మపేట మండలనికి ప్రతిరోజు నిత్యం దొడ్డిదారుల వెంట ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టించుకోకపోవడంతో ఇసుక మాఫియా ముఠాకి అధికారులే సహకరిస్తున్నారా అన్న అపోహాలు కూడా బహిరంగంగానే వినిపిస్తున్నాయి, కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఇసుక ర్యాంపులకు నగదును డిడి రూపంలో ప్రభుత్వానికి అందజేసిన ఇసుక ర్యాంపుల యజమానులు కూడా నష్టాలు పడుతున్నారని సందర్భాలు కూడా ఉత్పన్నమవుతున్నాయి, ఇసుక మాఫియా ముఠా వల్లతెలంగాణ రాష్ట్ర ఆదాయానికి అధికారులే సహకరించి గండి పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారా అంటూ దమ్మపేట మండల ప్రజలు తీవ్ర అగ్రహానికి గురవుతున్నారు, దమ్మపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను అన్లోడ్ చేసిన భారీ వాహనం క్షణాల్లో మాయమైపోవటంతో మండల ప్రజలు ఆశ్చర్యంలో ఉండిపోయారు, తాత్కాలిక సెలవుల్లో బదిలీ అయిన తర్వాత, నిర్ణయించిన దమ్మపేట రెవెన్యూ ఉన్నత అధికారైన, సంబంధిత అధికారులైన, అనధికారిత ఇసుక సప్లై దారులపై చర్యలు తీసుకుంటారా లేరా అంటూ దమ్మపేట మండల ప్రజలు ఆశ్చర్యంగా ఎదురుచూస్తున్నారు, దమ్మపేట తహసిల్దార్ వివరణ

చరవాణి ద్వారా వివరణ కోరగా దమ్మపేట తహసిల్దారుగా ఇటీవల నియమితులయ్యానని, పరిశీలన చేయటానికి కొంత సమయం కావాలని, అనధికారిక ఇసుక లావాదేవీలు, ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తే, తప్పక కఠిన చర్యలు తీసుకుంటామని, అదే ఇసుకను తాసిల్దార్ కార్యాలయానికి తరలించి వేలం కూడా నిర్ణయిస్తామని, తెలియజేశారు,

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకము

- **పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**

పరిగి మునిసిపాలిటీ పరిధిలో శుక్రవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మల్లెమోని గూడలో ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఏర్పాటు చేసిన నూతన బోరు మోటర్‌ను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.... శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని తెలిపారు.మల్లెమోని గూడ లో కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరిగి ప్రజలు గృహ సమస్యలు ఎదుర్కొంటున్నందున సమీపంలోని 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శాఖపూర్ గ్రామాన్ని "రాజీవ్ గాంధీ నగరు గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు.ఒకే ఇంట్లో నివసిస్తున్న రెండు నుంచి మూడు కుటుంబాల అర్హులైన వారికీ ఇళ్లను నిర్మించి అందజేస్తామని హామీ ఇచ్చారు.గతంలో మీర్జాపూర్ సమీపంలో సోనియా గాంధీ నగర్, మన్నెగూడలో వైయస్సార్ నగర్, కండ్లపల్లి వద్ద రాజీవ్ గాంధీ నగర్‌లను నిర్మించి పేదలకు నివాస సౌకర్యం



కల్పించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎర్రగడ్డ పల్లిలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి మునిసిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.విద్యారణ్యపూరి (తుంకుల్ గడ్డ) లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని,



ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందించాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి,తాగునీరు, పారిశుధ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సూచన చేశారు.ఎన్నికలు ముగిశాయని,ఇకపై రాజకీయాలకు భిన్నంగా గ్రామాభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలని ప్రకటించారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన నిధుల మంజూరులో తన పూర్తి సహకారం ఉంటుందని,పరిగి పంచాయతీలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని అన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంగం జాతీయ మహాసభ విజయవంతం చేయాలి

నారాయణపేట జిల్లా జనవరి 23,

భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు హైదరాబాద్ లో జనవరి 25 నుంచి 28 వరకు జరుగనున్నాయన్నారు

మొదటి రోజు25న జరిగే మహిళా భహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం మాగనూరు మండల కేంద్రంలో మహాసభ విజయ వంతం కోసం గోడపత్రికను విడదల చేసారు.ఈ సందర్భంగా రైతు సంఘశీ జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు,సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ జిల్లా నాయకులు భరత్ మాట్లాడారు.మహిళా సమాన



హక్కులు,విద్యా, బాల్యవివాహాలు అరికట్టడం , ఆస్థ అక్కు చట్టం,వరకట్నం వైతిరేక చట్టం.అనే కి ఐపిసి 498 విభాగం తదితరాల సమస్యల కోసం మహాతార పోరాటాలు నిరహించడం జరిగిందన్నరు.రాష్టంలో ప్రవేశి పెట్టాడని వ్యతిరేఖిస్తూ ఉద్యమించిందన్నారు.

పనిహక్కు ,ఆహార భద్రత కోసం మద్యపానం కు వ్యతిరేకంగా,ప్రజా పంపిని వ్యవస్థా ప్రతిష్టకోసం మహిళల్ని సమీకరించి పోరాడింది ఐద్వా

మహిళా పై పెరుగుతున్న వేధింపులు,అత్యాచారాలు , హింస,సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు.మహిళా హక్కుల కోసం,సమానత్వం కోసం జరిగే జాతియ మహా సభలు విజయ వంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వాకిటి వెంకటయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు,

# అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

**తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యా సంస్థలు..ఆసిఫ్ నగర్**

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

బాలికల పాఠశాల -1 లో 23 /1 /20 26, శుక్రవారం రోజున పాఠశాల ప్రిన్సిపల్ వాజిదా ఆధ్వర్యంలో అడ్మిషన్స్ లాంచింగ్ ప్రోగ్రాం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీ+ూ. అయేషా , కార్పొరేటర్ జావీద్ , ముఫ్తి. సుల్తాన్ సేట్ మరియు ముబారక్ పాల్గొన్నారు..

విద్యార్థుల తల్లిదండ్రుల సైతం ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దల చేతుల మీదుగా అడ్మిషన్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఆ తర్వాత ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణం లో.. తల్లిదండ్రులను మరిపించే ఉపాధ్యాయుల ప్రేమ, ఆదరణ మధ్య, విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు.

ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఆ తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ మేడం మాట్లాడుతూ.. పేదలకు సైతం ఉత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాసంస్థలను నిర్వహిస్తూ గత ఆరు సంవత్సరాల నుండి వరుసగా 100% ఉత్తీర్ణతను సాధించిన ఘనత మా పాఠశాలకే దక్కుతుందన్నారు.. చదువుతోపాటు క్రీడల్లో కూడా మా పాఠశాల విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో పాల్గొని అనేక పథకాలను సాధించి పాఠశాల గౌరవాన్ని ఇనుమడింప చేశారు అందుకు మేము గర్విస్తున్నాము అన్నారు..

# చేనేత లబ్ధిదారులకు రుణమాఫీ చెక్కు అందజేత

**చేనేత సంఘాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.**

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

చేనేత సంఘాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని చేనేత కార్మికుల రుణమాఫీ పథకం కింద హైదరాబాద్ జిల్లా యందు ఆదర్శ సొసైటీ, కాటేదాన్ చేనేత లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఇందిరా, ఏ డి ఓ ఎన్ కిషన్ నాయక్, ఆదర్శ సంఘం సొసైటీ సంఘ అధ్యక్షులు పున్న కృష్ణయ్య, సుభద్ర, నరేష్, గోలి లక్ష్మ, డోర్నాల పావని తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స

హైదరాబాద్ జనవరి 23 భారతీయ వెలుగు

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ 2024 సంవత్సరంలో తొలిసారిగా "గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్సును ప్రారంభించారు. మొదటి సంవత్సరంలో పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షమం, క్రీడలు ఉ ఆటలు మరియు సంస్కృతి రంగాలను ఎంపిక చేసి అందు విశిష్టమైన సేవలు అందించిన వ్యక్తులు మరియు సంస్థలకు 26.01.2025న అవార్డులు ప్రదానం చేసారు.

2025 సంవత్సరానికి గాను మహిళా సాధికారత, గిరిజన అభివృద్ధి, రూరల్ హెల్త్ ఉ మెడిరల్ ఫిలాంత్రపీ, కార్పొరేట్ వాలంటీరింగ్ అనే నాలుగు రంగాలలో విశేష స్వచ్ఛంద సేవలు అందించిన వ్యక్తులు మరియు సంస్థలను గుర్తించి వారికి "గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్సు ప్రదానం చేయాలని నిర్ణయించారు.

నవంబర్ 2025లో సంబంధిత రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తులు మరియు సంస్థల నుండి ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ విధానాలలో నామినేషన్లు ఆహ్వానించబడినవి.

ఈ అవార్డుల ఎంపికను ప్రముఖులతో ఏర్పాటు చేసిన అవార్డుల ఎంపిక కమిటీ క్షణ్ణంగా పరిశీలించినది. ఈ కమిటీకి భారత ప్రభుత్వ మాజీ కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత మరియు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చైర్మన్ కె. పద్మనాభయ్య, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్) గారు అధ్యక్షత వహించగా, ఇతర జ్యూరీ సభ్యులుగా సి.ఆర్. బిశ్వాల్, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్), మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి; డా. సునీతా కృష్ణన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు ప్రముఖ సామాజిక సేవకురాలు, మహిళా హక్కుల కార్యకర్త; డా. చిన్నబాబు సుంకవల్లి, ఆరోగ్య సంరక్షణ నిపుణుడు; రమేష్ కాజా, సెక్రటరీ జనరల్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ గార్లు సభ్యులుగా ఉన్నారు.

2025 సంవత్సరానికి గాను కింది వ్యక్తులు మరియు సంస్థలు సంబంధిత విభాగాలలో అవార్డుల కోసం ఎంపిక చేయబడినారు:

వ్యక్తులు :

1.మహిళా సాధికారత -- రమాదేవి కన్నెగంటి, హైదరాబాద్.
2.గిరిజన అభివృద్ధి -- తోడసం కైలాస్, వాఘాపూర్, ఆదిలాబాద్ జిల్లా.
3.రూరల్ హెల్త్ ఉ మెడిరల్ ఫిలాంత్రపీ -- డా. ప్రద్యుత్ వాఘ్రే, హైదరాబాద్.
4.కార్పొరేట్ వాలంటీరింగ్ -- వి. రాజన్న, హైదరాబాద్.

సంస్థలు

1.మహిళా సాధికారత -- సాయి సోషల్ ఎంపవర్‌మెంట్ సొసైటీ, ఘట్‌కేసర్.
2.గిరిజన అభివృద్ధి -- ×అఎఱఅస్త్రవఅశీబం ఐవజవశ్రీశీజూఎవత్ాతీస్త్రుఱఅఱయ్ఱశీఅ (×ఐూ), గట్టుమల్ల (వి), భద్రాద్రి--కొత్తగూడెం జిల్లా.
3. రూరల్ హెల్త్ ఉ మెడిరల్ ఫిలాంత్రపీ -- రామదేవ్‌రావు హాస్పిటల్, హైదరాబాద్.
4. కార్పొరేట్ వాలంటీరింగ్ -- +అజవ టశీతీ ాశీఎఱవ్ఎ, ఘట్‌కేసర్.

ప్రతి అవార్డుకు రూ.2,00,000/- నగదు బహుమతి మరియు అవార్డు గ్రహీతల విశిష్ట సేవలను గుర్తించే ప్రశంసా పత్రం ఇవ్వబడును. ఈ అవార్డులను గౌరవనీయులైన గవర్నర్ 26 జనవరి 2026న లోక్ భవన్, హైదరాబాద్‌లో సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించనున్న 'ూ నూవీజు' కార్యక్రమంలో ప్రదానం చేయబడును.

